# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 01, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు






16వ పేజీలో...

## గణేష్ మండపాలను సందర్శించిన సిపి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: నగరంలోని చైతన్యపురి, రాంనగర్, గోదాము గడ్డ, మార్వాడి మందిర్, టవర్ సర్కిల్, గాంధీ రోడ్డు, నాఖా చౌరస్తా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సిపి గౌష్ ఆలం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన




2 లో..

# పల్లెల్లో ఎన్నికల సందడి

**సెప్టెంబర్లో జరగనున్న పోరు**

**రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు**

**కొద్దిరోజుల్లోనే అమల్లోకి రానున్న ఎన్నికల కోడ్!**

**ప్రభాతవార్త, కొనరావుపేట : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. సీఎం రేవంత్ రెడ్డి నేతత్వంలో శనివారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ ఎన్నికలకు ఆమోదం తెలుపుతూ కీలక నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్లోనే ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించి, దీనిపై ఎన్నికల కమిషన్ కు లేఖను సైతం రాశారు. ఇప్పటికే హైకోర్టు సెప్టెంబర్ 30 లోగా ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించిన నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం ఈ ప్రక్రియకు మరింత వేగం కల్పించింది. ఈ క్రమంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చే అవకాశం లేకపోలేగ్రామపంచాయతి లో రిజర్వేషన్లు కల్పించాలని రిజర్వేషన్ల పరిమితిని ఆమోదిస్తామని మంత్రి అన్నారుస్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం తెలంగాణ కేబినెట్ నిర్ణయించింది.**

ఈ ఎత్తివేస్తూ అసెంబ్లీలో బిల్లును ప్రవేశం పెట్టడంతో బీసీ ఉత్సాహం నెలకొంది. దీంతో పోటీ మరింత సామాజిక వర్గాలకు చెందిన ఆశావహులో కొత్త తీవ్రమయ్యే అవకాశం ఉంది. బీసీ రిజర్వేషన ఈ నిర్ణయంతో గణనీయంగా పెరగనున్నాయి 28 పంచాయతీలు ఉండగా, ఇందుకు 12 ఎంపీటీసీ స్థానాలు స్థానాల్లో సగం వరకుబీసీలకుకేటాయించాల్సి వస్తుంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఓటరు జాబితా సవరణకు షెడ్యూల్ విడుదల చేయడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల వాతావరణం.



2 లో..

## 24 గంటల్లో గర్భిణీ మహిళను హత్య చేసిన

# నిందితుల అరెస్టు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: శనివారం ఇల్లందకుంట మండలం టేకుర్తి మండలంలో నిండు గర్భిణీ హత్య జరిగిన సంఘటన కలకలం రేపింది. ఈ హత్య సంఘటనను పోలీసులు 24 గంటల్లో చాకచక్యంగా పట్టుకున్నారు. వివరాల ప్రకారం.... ఇల్లందకుంట మండలం టేకుర్తి గ్రామానికి చెందిన ముద్రబోయిన రాములు(40) ఒగ్గు కథ చెప్పుకుంటూ జీవిస్తాడు. 20 సంవత్సరాల క్రితం రాములుకు కనగర్తి కి చెందిన రేణుక (38)తో వివాహం జరుగగా వారికి అభిలాష్ (21), బన్నీ తేజ (19) అను ఇద్దరు కుమారులు ఉన్నారు. రాములు వృత్తి రీత్యా వరంగల్ వెళ్తున్న క్రమంలో అక్కడే ప్రైవేట్


## సిరిసిల్ల వరద బాధితులకు..

# రూ.10 లక్షల సాయం

**- కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటన**

**-ఆ సాయాన్ని సిరిసిల్ల కలెక్టర్‌కు అందజేయనున్న బండి సంజయ్**

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త: అకాల వర్షాలు, వరదలతో నష్టపోయిన జిల్లాల ప్రజలను ఆదుకోవాలంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు ఇచ్చిన పిలుపు మేరకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. ఆకాల వర్షాలతో నష్టపోయిన సిరిసిల్ల జిల్లా ప్రజలను ఆదుకునేందుకు



16వ పేజీలో...

## పల్లెల్లో ఎన్నికల సందడి

**(మొదటి పేజీ తరువాయి..)**

నెలకొంది. ఇప్పటికే వార్డుల వారిగా ఓటరు జాబితా విడుదల చేసింది. ఇక సెప్టెంబర్ 2న ఓటర్ల తుది జాబితాను విడుదల చేయనుంది పదవుల కోసం ఆశావహంబు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకుల చుట్టూ లాబీయింగ్ చేస్తూ టికెట్ల కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఈసారి బీసీ రిజర్వేషన్ ప్రకటనతో ఆ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులు పెద్ద సంఖ్యలో తెరపైకి వచ్చారు.

ఇదివరకు సాధారణ కేటగిరేల నుంచి పోటీ పడిన వారు కూడా ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల కోసం ప్రయత్నిస్తు న్నారు.

ఈ క్రమంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. పార్టీల కన్నా ఎక్కువగా వ్యక్తిగత ఇమేజీపై ఆధారపడి ప్రచారం చేసుకుంటున్నారు. కుల సంఘాలు, వివిధ వర్గాలను కలుపుటిని పోయేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ముఖ్యంగా అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ టికెట్ల కోసం రాబోయింగ్ మొదలు పెట్టారు. కొనరావుపేట మండలంలో మొత్తం ఓటర్లు35225 వున్నారు ఇందుకు 17180 పురుషులు18045 మహిళలు ఉన్నారు మొత్తం 12 ఎంపీటీసీలు 1 జడ్పిటిసి మండలంలో ఎక్కువగా మహిళల ఓటర్లు ఎక్కువగా ఉండడంతో రిజర్వేషన్ ఎవరికి అవకాశం వస్తదో అని గ్రామాల్లోని ఆశావాదులు ఎదురు చూస్తున్నారు

## 24 గంటల్లో గర్భిణీ మహిళను హత్య చేసిన నిందితుల అరెస్టు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉద్యోగం చేస్తున్న చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి కి చెందిన పెళ్ళై భర్తతో వేరుగా ఉంటున్న ఎస్సి కులానికి చెందిన ముద్రబోయిన తిరుమల(35) తో పరిచయం పెరిగి 7 సంవత్సరాల క్రితం ఆమెను రెండవ వివాహం చేసుకొని టేకుర్తిలో వేరు కాపురం పెట్టారు. ఈ క్రమంలో రాములు మొదటి భార్య, కొడుకులు ఆమె పై కక్ష్య పెంచుకొని ఆమెతో తరచు గొడవ పడుతుండేవారు. ఈ క్రమంలో తిరుమల గర్భవతి అయి ప్రస్తుతం 7 నెలల గర్భవతిగా ఉంది. మొదటి నుండి తిరుమలకు గర్భం రావడం ఇష్టం లేని రాములు, అప్పటికే తిరుమల పై కక్ష్య పెట్టుకున్న మొదటి భార్య, ఆమె కుమారులు తిరుమలను ఎలాగైనా చంపేయాలని నిర్ణయించుకొని రాములు చిన్న కుమారుడైన బన్నీ తేజను తిరుమలను చంపడానికి ప్రేరేపించి అదను చూసి ఆమె ఒంటరిగా ఉన్న సమయంలో ముందుగానే కొనుక్కున్న కత్తితో బన్నీతేజను పంపించి విచక్షణరహితంగా ఆమె గొంతు కోసి, కత్తితో పొడిచి చంపివేయడం జరిగింది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న ఇల్లందకుంట పోలీసులు ఆదివారం హుజురాబాద్ ఇంచార్జి ఏసిపి శ్రీనివాస్ జీ పారిపోతున్న నిందితులను అరెస్టు చేసి వారి నుండి నేరానికి ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీన పర్చుకుని నిందితులను కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసులో నేరం జరిగిన తర్వాత అతి తక్కువ సమయంలో చాకచక్యంగా వ్యవహారించి నిందితులను పట్టుకున్న జమ్మికుంట రురల్ సిఐ కె. లక్ష్మి నారాయణ, ఇల్లందకుంట ఎస్ఐ క్రాంతి కుమార్ ని పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం అభినందించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట సిఐ, హుజురాబాద్ రూరల్ సిఐ లు రామకృష్ణ, పులి వెంకట్, వీణవంక, సైదాపూర్ ఎస్ఐలు ఏ. తిరుపతి, సిహెచ్ తిరుపతి లు పాల్గొన్నారు.

# యూరియా లేదు అయినా లైన్ లోనే రైతులు

**-ఎస్సైని**

**చుట్టుముట్టిన అన్నదాతలు**

**నల్లబెల్లి: ఆగస్టు 31 ప్రభాతవార్త**

యూరియా స్టాక్ అయిపోయినప్పటికీ షాప్ ముందు క్యూ లైన్ లోనే ఉండి అన్నదాతలు నిరసనకు దిగిన సంఘటన ఆదివారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నల్లబెల్లి మండల కేంద్రంలో నీ ప్రాథమిక వ్యవసాయ





సహకార సంఘంకి యూరియా వచ్చిందని తెలుసుకున్న రైతులు ఆదివారం ఉదయం 6 గంటలకు క్యూ లైన్ లో నిలుచున్నారు. మండల కేంద్రానికి 440 యూరియా బస్తాలు అధికారులు కేటాయించారు. వారం రోజుల తర్వాత యూరియా రావడంతో రైతులు పెద్ద సంఖ్యలో క్యూ లైన్ లో నిల్చున్నారు. యూరియా బస్తాలు అయిపోయిన తర్వాత ఇంకా సుమారు 200 మంది రైతులు తమకు యూరియా ఇచ్చేవరకు కదిలేది లేదని తేల్చి చెప్పడంతో చేసేది ఏమి లేక అధికారులు రేపు యూరియా వస్తుందని ఇక్కడ ఉన్నటువంటి రైతులకు ఇప్పుడు టోకెన్లు ఇస్తామని చెప్పారు. ఈ క్రమంలో రైతుల మధ్య స్వల్ప తోపులాట జరగడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. స్థానిక ఎస్ఐ వి గోవర్ధన్ సహకార సంఘం వద్దకు చేరుకొని రైతులకు టోకెన్స్ రేపు ఇస్తామని షాప్ చెప్పి షాప్ స్వెటర్ కిందకు లాగుతున్న క్రమంలో రైతులు తమకు టోకెన్లు ఇచ్చేవరకు కదిలేది లేదని అడ్డుకున్నారు. టోకెన్స్ తో బయటకు వచ్చిన ఎస్ఐ ని రైతులు చుట్టుముట్టి ఉదయం నుండి వ్యవసాయ పనులు వదిలిపెట్టుకొని ఉన్నామని ఇక్కడున్న రైతులందరికీ టోకెన్స్ ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పారు. చేసేదేమీ లేక ఎస్ఐ రైతులందరినీ క్యూ లైన్ లో ఉంచి టోకెన్స్ తీసుకోవాలని కోరారు. అనంతరం రైతులు టోకెన్స్ తీసుకున్నారు.. యూరియా కోసం అన్నదాతలు ఇంత ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని మంత్రులు ఎమ్మెల్యేలు రైతుల సమస్యలను పట్టించుకోరా అని అన్నదాతలు ప్రశ్నించారు.

**-రైతులంటే ఇంత చిన్న చూపా..**

**స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రభుత్వానికి గుణపాఠం చెప్తాం... ఆగ్రహంతో రైతులు..**

రైతులంటే ఇంత చిన్న చూపా మేము ఏ రాజకీయ పార్టీకి కొమ్ముకాసే వాళ్ళం కాదు అందరికీ అన్నం పెట్టే అన్నదాతలం మాపై ప్రభుత్వం ఇలా చిన్న చూపు చూడడం శోచనీయమని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇటు ప్రభుత్వానికి అట స్థానిక అధికార పార్టీ నాయకులకు ఓట్ల రూపంలో సరైన గుణపాఠం చెబుతామని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. మరి కొంతమంది రైతులు యూరియా బస్తాల టోకెన్లు దొరకకపోవడంతో నిరాశతో వెనుతిరిగారు.. ఇప్పటికైనా సంబంధిత వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టి రైతన్నలకు కావలసినంత యూరియా అందుబాటులో ఉంచాలని మండలంలోని అన్ని గ్రామాల రైతులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాజకీయాలకు అతీతంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఇసుక ఫ్రీ... కానీ రవాణ చార్జీల మోత..!

**- రవాణాచార్జీలు మూడు నుంచి ఆరువేలు**

**- ట్రాక్టర్ యజమానులు అడిగినంత చెల్లించాల్సిందే**

**- ట్రాక్టర్ కిరాయిపై దృష్టిపెట్టాలి**

**బచ్చన్నపేట, ఆగస్టు 31 ప్రభాతవార్త :**

చారానా కోడికి.. బారాణా మసాల లా ఉంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పరిస్థితి..... పేరుకు ప్రభుత్వం ఇసుక ఫ్రీగా ఇస్తున్నట్లు చెబుతున్నా రవాణాఛార్జీల పేరుతో యజమానులు డబుల్‌చార్జీలు దండుకుంటున్నారు. జిల్లాలో అన్ని గ్రామాల పరిధిలో వాగులు, ఇసుక రీచ్‌లులేవు. ఇసుకరీచ్‌లు, వాగులున్న మండలాల్లో ఇసుక సరఫరాలో ఇబ్బంది లేకున్నా వాగులులేని చోట పరిస్థితి దారుణంగా ఉంది. బచ్చన్నపేట మండలంలోని గ్రామాల్లోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక కావాలంటే వారు మండలంలోని వాగులపై ఆధారపడాల్సి వస్తోంది. దీంతో వారు అక్కడి ట్రాక్టర్ యజమానులు అడిగినంత చెల్లించాల్సి వస్తోందని వాపోతున్నారు.



## భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలు

**నర్సంపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త**

పట్టణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం పట్టణంలోని 20వ వార్డు ఐసిఐసిఐ బ్యాంకు సమీపంలో ఏర్పాటు చేసిన బాలగణపతి విగ్రహం వద్ద సాన్యో ఎలక్ట్రానిక్స్ యజమాని నూనె శ్రీనివాస్-పద్మల ఆధ్వర్యంలో మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహాన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలు వీరయ్య శారద, రంజిత్ దనలక్ష్మి, వినేష్ వైష్ణవి, రాజు రజిత, భక్తులు పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ విభాగంలో సుదీర్ఘకాలంగా సేవలందించి పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీస్ అధికారులను పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జయశంకర్ భూపాలపల్లి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కిరణ్ ఖరే, రిటైర్ అయిన అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.."పోలీసు సేవలు అత్యంత కఠినమైనవే. కుటుంబ క్షేమం కన్నా సమాజ క్షేమం కోసం మీరు నిరంతరం శ్రమించి, ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ విధులను విజయవంతంగా నిర్వహించారు. పదవీ విరమణ తర్వాత మీ ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ వహించాలి. ఇకపై కుటుంబ సభ్యుల అభివృద్ధి కోసం సమయాన్ని కేటాయించండి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్సై వి.సురేందర్ రెడ్డి, ఏఎస్సై ఎ. మహేందర్, ఎం.డి. తాజుద్దీన్ లను ఘనంగా సన్మానించి, వారికి, వారి కుటుంబ సభ్యులకు జ్ఞాపికలను అందజేశారు. అడిషనల్ ఎస్పీ నరేష్ , అడ్మిన్ ఆర్ఐ రత్నం, ఆపరేషన్ ఆర్ఐ నగేష్, పోలీస్ సంఘం ప్రతినిధి మర్కాల యాదిరెడ్డి, రిటైర్డ్ సిబ్బంది కుటుంబసభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## మహాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్

**నెక్కొండ, ఆగస్టు 31, ప్రభాతవార్త**



నెక్కొండలోని కొత్తవాడ మహ్మద్ ఖన్నా నిర్వహించిన మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, చల్లా శ్రీపాల్ రెడ్డి ఆంజనేయ స్వామి ఆలయం డైరెక్టర్ సోమ సత్తి రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బొమ్మెరాబోయిన రమేష్, మెర్గు విజయ్, గంధం సుధాకర్, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, వనం యాకంతం, తాళ్లపెల్లి భాస్కర్, తాళ్లపెల్లి చెన్నకేశవులు, నేతులసారంగం, లైశెట్టి వినయ్, వడ్డే సంతోష్, కొత్త వాడ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత

## -ప్రజలలో శాస్త్రీయ అవగాహన పెంచాలి
## -రాష్ట్ర అధ్యక్షులు చెలిమెల రాజేశ్వర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:






స్త్రీలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రజలలో శాస్త్రీయ అవగాహన పెంచాల నీ రాష్ట్ర అధ్యక్షులు చెలిమెల రాజేశ్వర్ పేర్కొన్నారు.జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో.. ఉమ్మడి కరీంనగర్ (కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, సిరిసిల్ల) జిల్లా మరియు ఉమ్మడి నిజామాబాద్ (నిజామాబాద్,కామారెడ్డి) జిల్లాల ప్రజా సైన్స్ ఉద్యమ శిక్షణా తరగతులు ఫిల్మ్ భవన్, కరీంనగర్ లో నిర్వహించ బడ్డాయి.ఈ అధ్యయన తరకతులను ప్రారంభిస్తూ ప్రొ బిఎన్ రెడ్డి మాట్లా డుతూ శాస్త్ర ప్రచారంలో, ప్రజల్లో శాస్త్రీయ అవగాహన పెంచే పనిలో జెవివి పని చేస్తుందన్నారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని జిల్లాలోని పాఠశాలలన్నిటికి చెకుముకి పత్రికను పంపించే ఏర్పాట్లు చేశారని, ఆ పత్రికను విద్యార్థులు చదవడం వలన శాస్త్రీయ దృక్పథం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. శాస్త్రం, శాస్త్ర ప్రచారం సవాళ్లు అనే అంశంపై ప్రొ. ఎ రామచంద్రయ్య పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. పరిశీలన, ప్రశ్న, పరికల్పన, ప్రయోగం, ఫలితం అనే క్రమంలో సైన్స్ అభివృద్ధి చెందుతుందనీ, ప్రశ్నించడం మన హక్కు అని దాని ద్వారానే మనం ముందుకు పోతామన్నారు. స్త్రీలను గౌరవించడం మన బాధ్యత అన్నారు. ప్రజా సైన్స్ ఉద్యమం తాత్వికత, చరిత్ర అనుభవాలుఅనే అంశంపై జెవివి రాష్ట్ర ప్ర. కా. రాజా రాజా తరగతి బోధించారు.అంశంగా జెవివి కార్యక్ర మాలు, పర్యావరణ స్పృహ అనే అంశం పై రాష్ట్ర అధ్యక్షులు చెలిమెల రాజేశ్వర్ బోధించారు. ఈ కార్యక్రమునకు కరీంనగర్ జిల్లా కార్యకర్తలు ఆర్ వెంకటేశ్వర్ రావు కె శంకర్, జి అశోక్, సి రామరాజు. ఎన్ దేవేందర్, నిజామాబాద్ కార్యకర్తలు సిరిసిల్ల కార్యకర్తలు సంపతి రమేశ్, ఎస్ సంపత్ కుమార్, పి. లక్ష్మి ణ నారాయణ, ఎన్ దేవేందర్, జగిత్యాల నుండి ఆగమయ్య, శ్రీనివాస్, సిద్దిపేట నుండి పి మహేంద్రం, పెద్దపల్లి ఉండి స్వామి, షకీల్, డానియల్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జి శ్రీధర్, కెఎఫ్ జావేద్, కె లక్ష్మణ్, యుటియఫ్, శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ, గణేష్ యుఎస్ఎఫ్ఐ, తిరుమలయ్య, ప్రభాకర్ రెడ్డి, టాప్ర పెన్షనర్ సంఘం, పెంటయ్య, కోల రాజమల్లు, లచ్చయ్య ఎస్ జి పి టి పెన్షనర్ సంఘం, గాజోజు నాగభూషణం తెలంగాణ రచయితల సంఘం, ఆదివాసి హక్కుల పోరాట సంఘం మార్వాడీ సుదర్శన్, ఆర్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## వ్యవసాయ మోటార్ చోరీ

గొల్లపల్లి, ప్రభాతవార్త :

వ్యవసాయ మోటార్ల వరస దొంగతనాలతో మండలంలో నీ గ్రామాల రైతులకు కంటిమీద కునుకు లేకుండా పోతుంది. గత నెలలో మండల కేంద్రానికి చెందిన ఇద్దరు రైతుల మోటార్లు దొంగిలించబడగా తాజాగా మండలంలోని ఇస్రాజ్పల్లి గ్రామానికి చెందిన ఊరటి మల్లవ్వ వ్యవసాయ బావి వద్ద నుండి మోటార్ ఎత్తుకెళ్లారని బాధితురాలు తెలిపింది. గంగాపూర్ దారిలో ఉన్న వ్యవసాయ బావి వద్ద శనివారం రాత్రి వరకు మోటారు తో పొలానికి నీరు పెట్టింది. ఉదయం బావి వద్దకు వెళ్లి తిరిగి మోటార్ ఆన్ చేసి క్రమంలో మోటార్ లేకపోవడంతో దొంగిలించబడిందని గుర్తించారు.దీంతో ఆదివారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు తెలిపింది.పోలీసులు నిఘా పెంచి మోటార్ల దొంగతనం జరగకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

## సిరికొండ గ్రామంలో కుక్కల దాడి 13 మేకలు మృతి

బుగ్గారం ప్రభాతవార్త:



3110 వేల సాయమందించిన వేముల సుభాష్..జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం సిరికొండ గ్రామంలో కుక్కలు రెచ్చిపోతున్నాయి.చిన్న పిల్లలను కరువడం, మేకల మందపై దాడి చేయడం వంటి సంఘటనలతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు.నక్క కొమురయ్య మేకలు మేపుకుని ఎప్పటిలాగే తన దొడ్డిలో ఉంచడం జరిగింది రాత్రి మేకల మందపై ఒక్కసారి కుక్కలు దాడి చేయడంతో 13 మేకలు దొడ్డిలోనే అక్కడికక్కడే మృతి చెందడంతో భాధితుడు కొమురయ్య కన్నీరు పెట్టుకున్నాడు ఇట్టి విషయాన్ని బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ కు స్తానికులు తెలియజేయడంతో ఆదివారం సిరికొండలోని సంఘటన స్థలానికి వెళ్లి కొమురయ్యను ఓదార్చారు.తక్షణ సహాయంగా భాధితుడికి ..10 వేలు ఆర్థిక సాయం అందించారు వేముల సుభాష్ ఈ సంఘటనను రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి ఫోన్ ద్వారా తీసుకెళ్లారు.ఆదివారం అసెంబ్లీ సమావేశం హడావిడి ఉన్నప్పటికీ సుభాష్ ఫోన్ కు స్పందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి కొమురయ్యకు ఆర్థిక సాయం అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు.వేముల సుభాష్ తో పాటు కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నర్సాగౌడ్,మాజీ సర్పంచులు తాండ్ర అశోక్ రావు,సత్యనారాయణ రావు,గాలిపెల్లి రాయమల్లు , గ్రామ శాఖ అధ్యక్షులు కుంట మహేష్,గజ్జెల విజయ్,యాదవ సంఘం అధ్యక్షులు కాసాడి శేఖర్,బలమూరి సురేందర్ రావు,నక్క సత్తయ్య, చిన్నయ్య,మహేష్ తదితరులు కొమురయ్యను పరామర్శించి దాడి ఘటన వివరాలు తెలుసుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో జనసేన కార్యకర్త మృతి

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం మర్రిపల్లి గూడెం గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త మహమ్మద్ జియావుద్దీన్ హన్మకొండ జిల్లా హసన్పర్తి మండలం పెంబర్తి గ్రామ శివారులోని ఏకశిలా స్కూల్ దగ్గర ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ ప్రమాదం శనివారం రాత్రి జరిగింది. జియోవుద్దీన్ తన యజమాని రాజుతో కలిసి పని నిమిత్తం హన్మకొండ కు వెళ్లారు. హన్మకొండ నుండి తిరిగి వస్తుండగా ఏకశిలా స్కూల్ వద్ద వారి వాహనం ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో జియోవుద్దీన్ అక్కడికక్కడే మృతి చెందారు. జియావుద్దీన్ మృతి చెందడంతో అతని కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. జియావుద్దీన్ జనసేన పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేసేవారు. అతని మరణ వార్త విని గ్రామంలోని వారు తీవ్ర విషాదం వ్యక్తం చేశారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు, తల్లి ఉన్నారు. కుటుంబానికి పెద్ద దిక్కైన జియావుద్దీన్ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర మానసిక క్షోభకు గురయ్యారు. గ్రామంలో కూడా విషాద ఛాయలు అలుముకున్నాయి.

## మొక్కలు నాటిన డిజిఎంఎస్

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలో జరిగే 55వ వార్షిక సేఫ్టీ ఫోర్ట్నైట్ ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ ఫంక్షన్ 2023 ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న దన్బాద్ డిజిఎంఎస్ ఉజ్వాల్ తాప్, డిప్యూటీ డిజిఎంఎస్ టిఆర్.కన్నన్, సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం ఆర్జీ 1 ఏరియా బంగ్లాస్ ఏరియాకు ఆదివారం వచ్చారు. ఈ సందర్భంగా వారికి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ ఘన స్వాగతం పలికారు. అనంతరం బంగ్లాస్ ఏరియాలో వారు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, ఎల్వి.సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు తదితరులున్నారు.




## సైకిల్ రేస్ కార్యక్రమాన్ని జండా ఊపి ప్రారంభించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జాతీయ క్రీడల దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా ఆదివారం స్వామి వివేకానంద మినీ స్టేడియం నుండి సైకిల్ రేస్ ర్యాలీ కార్యక్రమాన్ని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, రఘువరన్ జండా ఊపి ర్యాలీని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కేలో ఇండియా బాక్సింగ్ కోచ్ నవీన్ తదితరులు పాల్గొన్నారని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి డాక్టర్ కోరుకంటి రవికుమార్ గారు తెలిపారు.

## కేటీఆర్ సభను విజయవంతం చేయాలి

### -స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి
### -కార్యకర్తల సమావేశంలో రేగా కాంతారావు

ఇల్లందు(టేకులపల్లి), ఆగష్టు 31, ప్రభాతవార్త :

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు రెండు రోజులపాటు జిల్లాలో పర్యటించనున్నారని, ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం టేకులపల్లి లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వచ్చే నెల 10,11 తేదీల్లో పర్యటించనున్నారని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాది జిల్లాకు రాకుండా అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## బైకు అదుపు తప్పి యువకుని మృతి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



మండలములోని దాచారం గ్రామానికి చెందిన జక్కుల నవీన్ (30) బైకు పై నుండి పడి ఆదివారం మరణిం చారు.రాజీవ్ రహదారిపై కుకు నూరుపల్లి మండల కేంద్రంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి కిందపడడంతో అక్కడికక్కడే రోడ్డుపై మృతి చెందినట్లు సమాచారం. బైకు పై వెనుక నున్న రామచంద్రం కు తీవ్ర గాయాలయ్యాయి.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కోరుట్ల వార్త



## కోరుట్ల త్రిశక్తి ఆలయంలో ఫ్రెండ్లీ మహిళల గోరింటాకు సందడి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్ లోని గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి ఆధ్వర్యంలో త్రిశక్తి ఆలయంలో ఫ్రెండ్లీ మహిళల గోరింటాకు సందడి అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం దుర్గామాత ఆలయంలో మహిళలను ఒక చోట అందరిని కలిపి గోరింటాకు పెట్టుకొని సంబరాలు నిర్వహించుకున్నామని మహిళలు తెలిపారు.శ్రీ దుర్గామాత సన్నిధిలో మహిళలందరం గోరింటాకు పెట్టుకొని అమ్మవారిని ప్రార్థిస్తూ, ప్రతి ఇంట్లో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దుర్గాదేవి అనుగ్రహంతో ఆశీస్సులతో పసుపు కుంకుమలతో నిత్యం సౌభాగ్యంగా ఉండాలని దీవించాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని మహిళలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు పరామర్శ

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దండ్ల వెంకటేష్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వాడి కృష్ణారావు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసు కొని తగిన జాగ్రత్తలు తీసుకొని త్వరితగతిన కోలుకోవాలని ఆకాం క్షి ంచారు.అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కనుకయ్య రవి, రాజేందర్ లక్ష్మీ రాజు నరసయ్య, ధనని లక్ష్మణ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దబ్బా రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల మండలం లోని అలీ ఫౌండేషన్ కోరుట్ల అధ్వర్యం లో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పట్టణంలోని ఏజీఎం కన్వెన్షన్ హాల్ లో 2025 సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించినా ..ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్, ..ఇంటర్మీడియట్ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. పట్టణంలోని ప్రముఖ రంగాలలో ఉన్నటు వంటి ఉత్తమ ఉపాధ్యాయుడు, ఉత్తమ వైద్యుడు, ఉత్తమ అధికారి, ఉత్తమ సామాజిక కార్యకర్త, ఉత్తమ మోజన్, గారిని అలీ ఫౌండేషన్ కోరుట్ ఆధ్వర్యంలో మెమొంటో, శాలువా, అవార్డు, నగదు బహుమతి లాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ..అలీ ఫౌండేషన్ కోరుట్ల అధ్యక్షులు మసూద్ అలీ అక్బర్, చీఫ్ ప్యాట్రాన్ ఎండీ ఇక్బాల్ అలీ, ప్రధాన కార్యదర్శి ఎండి యూసుఫ్ అలీ, మౌలానా మజార్ ఉల్ ఖాస్మీ, కోరుట్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ తీ.సురేష్ బాబు, స్థానిక మాజి కౌన్సిలర్ ముజాఫర్ అహ్మద్ సజ్జు, నజీబుద్దీన్, ఆరిఫ్ అలీ, ముఫ్తీ ఇమ్రాన్, షేక్ సాబీర్, ఎండీ నమీమ్, నజాముద్దీన్, ఆసిఫ్ ఖాన్, డాక్టర్ సిద్దిక్, ఇస్మాయిల్ సాజిద్, నసీర్, ఫసియుద్దీన్, అబ్దుల్ రబ్ సాబిర్, ఎండి అబిద్, సఫీ ఉల్ అబిద్, రఫీ ఎజాస్, మౌలానా అబిద్ అసది, ఎండీ ఆరిఫ్, మహ్మద్ వసీం,ఎండీ జాకీర్, వాజిద్ ఖాన్, ఎండీ వాజిద్, ఇఫ్తేకార్ తదితరులు పాల్గొన్నారు.



## పింఛన్లు పెంచని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతాం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండల చిన్న మెట్పల్లి గ్రామంలో ఆదివారం బీడీ కార్మికులు వృద్ధులతో సమావేశం నిర్వహించి సెప్టెంబర్ 1న కోరుట్ల పట్నంలోని జీఎస్ గార్డెన్ లో జరుగు వృద్ధుల,వికలాంగుల వితంతువుల చేయూత పింఛనుదారుల మరియు బీడీ,చేనేత,గీత కార్మికుల, సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి జిల్లా ఇంచార్జి కొమ్ము శేఖర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్, ఎంఎస్పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్పల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ అధికారం చేపట్టి 20నెలల వుతున్నా ఇచ్చిన హామీ అమలు చేయకుండా పెన్షనర్లను మోసం చేస్తున్న ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుందామని ఆయన హెచ్చరించారు. సెప్టెంబర్ 1న కోరుట్ల పట్టణంలో నిర్వహించే పెన్షనర్ల మహాగర్జన సన్నాహక సదస్సుకు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో, బీడి కార్మికులు మమత సౌమ్య, రజిత కవిత,సునీత,గంగ, మల్లీశ్వరి, వృద్ధులు దేవయ్య,కాంతయ్య శంకర్, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు

## దూదేకుల నూర్ బాషా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**కోరుట్ల, ప్రభాతవార్త :**



దూదేకుల నూర్ బాషా సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షుడిగా ఎం.డీ.రహీం పాషా, కార్య దర్శిగా ఎం.డి అన్వర్, కోశాధికారిగా మహమ్మద్ జాకీర్ హుస్సేన్ , ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ ఖుద్దూస్ లను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు . ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రహీంపాషా మాట్లాడుతూ సంఘాభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. నూతన సభ్యులను సత్కరించారు.

## రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలి

**చిట్యాల రూరల్, ఆగస్టు 31, ప్రభాతవార్త :**



వెలిమినేడు-పిట్టంపల్లి మీదుగా చిన్నకాపర్తి గ్రామానికి వెళ్ళే రహదారి గుంటలు పడి ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నందున వెంటనే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని సిపిఎం మండల నాయకులు అరూరి శ్రీను, మెట్టు నర్సింహ డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై పోరాటంలో భాగంగా ఆదివారం మండలంలోని వెలిమినేడు, పిట్టంపల్లి గ్రామాల్లో సీపీఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాల ఇండ్లమీదుగా 11 కేవీ కరెంటు వైర్లు పోవడం ప్రమాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వెలిమినేడు 65వ జాతీయ రహదారిపై డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక మురుగునీరు నిల్వ ఉండటంతో దుర్వాసన వ్యాపించి చిరు వ్యాపారులు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వివిధ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 1న చిట్యాల తహశీల్దార్ కార్యాలయం ఎదుట జరగనున్న సిపిఎం ధర్నాలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మెట్టు పరమేష్, పంది నరేష్, మెట్టు చంద్రయ్య, మల్లేష్, బాతరాజు నర్సింహ, జక్కలి సతీష్, నాతి వెంకట్రామయ్య, సుర్కంటి మోహన్ రెడ్డి, లింగస్వామి, శంభయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల పోలీస్ స్టేషన్లో పీస్ కమిటీ సమావేశం


**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సెప్టెంబర్ 6న జరగబోయే గణేష్ నిమజ్జనం పండుగ సందర్భంగా అన్ని మతాల పెద్దలు,కుల సంఘాల పెద్ద మనుషులతో పీస్ కమిటీ మీటింగ్ కోరుట్ల సిఐ బి సురేష్ బాబు, ఎస్ఐ ఎ. చిరంజీవి ఆధ్వర్యంలో జరిగింది. సిఐ సురేష్ బాబు మాట్లాడుతూ నిమజ్జనం రోజు కోరుట్ల టౌన్, రూరల్ ఏరియాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ ప్రశాంతంగా నిమజ్జనం పండుగ నిర్వహించుకోవాలని,ఇతర మతాలని ఎవరు కించపరచకుండా, మీ దృష్టికి వచ్చిన లేదా సోషల్ మీడియా ద్వార ప్రచారం అయ్యే రూమర్స్ ని నమ్మకుండా సంబంధిత పోలీసు వారికి తెలియజేస్తూ, అందరూ పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు, అన్ని మతాల పెద్దలు పాల్గొన్నారు.

## ముహమ్మద్ ముసబ్ కు మిల్లత్ అవార్డు ప్రదానోత్సవం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



జగిత్యాల్ నగరంలోని రూబీ ఫంక్షన్ హాల్ లో అధ్యక్షుడు మిల్లత్ ఇస్లామియా అబ్దుల్ బారి అధ్యక్షతన ఎమిరేట్ మిల్లత్ ఇస్లామియా ఆధ్వర్యంలో మిల్లత్ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సియాసత్ ఎడిటర్ అమీర్ అలీ ఖాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో, ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్, డిగ్రీ, లా సెట్ లలో మంచి స్థానాలను పొందిన విద్యార్థులకు అమీర్ అలీ ఖాన్, టి. జీవన్ రెడ్డి అవార్డులు, పతకాలను పంపిణీ చేశారు. కోరుట్ల పట్టణానికి చెందిన లాసెటి యందు పరీక్షలో 57 ర్యాంకులు సాధించినందుకు, కోరుట్ల రిపోర్టర్ ముసవ్వీర్ కుమారుడు ముహమ్మద్ ముసాబ్ కు సియాసత్ ఎడిటర్ అమీర్ అలీ ఖాన్ అవార్డు, పతకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ముహమ్మద్ ముబిన్ పాషా, సలీం ఫరూఖీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 31** గణపతి నవరాత్రి ఉత్సవాలను మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు.ఆదివారం మండలం లోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు, అర్చనలు, కాలనీల లో అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. కార్యక్రమములో నాగేంద్ర ప్రసాద్ దంపతులు, కర్నాకర్ రెడ్డి దంపతులు, కశ్యప్ దంపతులు,ఉమా మహేశ్వర దంప తులు, సుభాష్ దంపతులు, రవికుమార్ దంపతులు, లింగస్వామి దంపతులు, కార్తీక్ దంపతులు, శివ దంపతులు, శ్రీకాంత్ దంపతులు, సుందర దంపతులు, కాలనీల వాసులు, స్థానికులు ఘనంగా కాలనీలో వినాయక ఉత్సవాలలో పాల్గొన్నారు.

# మహిళ లను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:






మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల పట్టణంలోని రూబీ ఫంక్షన్ హాల్ లో సోమవారం అమరత్ మిలాత్ ఈ ఇస్లామియా ఎడ్యుకేషన్ కమిటీ జగిత్యాల మిలాద్ అవార్డు కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి గారు మరియు ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ...మహిళలను విద్య ఉద్యోగ అవకాశాలలో ముందుకు తీసుకెళ్లాలిమహిళలను అన్ని రంగాలలో ప్రోత్స హించాలివిద్య లేని మహిళలు బయటకు వచ్చి పని చేసుకోలేని వారికి ఇంటి వద్దనే ఇలాంటి ఉపాధిని కల్పిస్తం ఆలోచన చేయాలిజగిత్యాల పట్టణంలో 8 మైనార్టీ స్కూల్స్ ఏర్పాటు చేశాను వాటి అన్నిటికి సొంత భవనాలు నిర్మించను జగిత్యాల పట్టణంలో స్వంత భావనాలలో విద్య బోధనను అందింపచేసుకోగలుగుతున్నాంస్థానిక సంస్థలలో 42 శాతం బీసీ రిజర్వేషన్ మతపరమైనది కాదు రాజకీయ పార్టీలు కొన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయికొన్ని రాజకీయ పార్టీలు ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నామని మాట్లాడుతున్నారు కానీ ముస్లింలకు 4 శాతం మరియు నూతనంగా వచ్చేది 1.8 కలిపితే కేవలం 5.8 శాతం మాత్రమే వస్తుంది అని అన్నారుఅందులో కూడా గ్రామాలలో ముస్లింలు సర్పంచ్ గా ఎంపీటీసీగా ఉన్నది నేను చూడలేదువిద్య ఉద్యోగాలలో 42శాతం రిజర్వేషన్ కల్పిస్తే మాత్రమే ముస్లిములకు 5.8 రిజర్వేషన్ వస్తుందని అన్నారుజగిత్యాల పట్టణ అన్ని మతాల వారికి అన్ని కులాల వారికి అందుబాటులో ఉంటానని పేదల అభ్యున్నతికి ఎల్లప్పుడూ సేవ చేస్తానని అన్నారు

# గ్రామాల్లో కనీస వసతులు కల్పించడంలో విఫలమైన ప్రభుత్వం

## జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ రఘురాములకోట గ్రామ నాయకులతో కలిసి ఆదివారం రోజున ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం అంటూ అధికారం లోకీ వచ్చి ఏందిరా ఈ పాలన ఎటు పోతుంది తెలంగాణా అనే పరిస్థితి కీ తీసుకు వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం పల్లెల్లో కనీసం సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలం అవ్వడమే కాకుండా స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించకపోవడం తో పల్లెల్లో అభివృద్ధి కుంటుపడిందని ఎక్కడ చూసిన మురికి కుపాలను తలపించేలా గ్రామ వాతావరణం తయారైందని కనీసం వర్ష కాలంలో బ్లీచింగ్ పౌడర్ చల్లే పరిస్థితి లేని స్థితికి గ్రామ పంచాయతీ లు రావడం విచారకరమని అన్నారు ట్రాక్టర్ లలో డీజిల్ పోసే పరిస్థితి లేకపోవడం పంచాయతీ కార్యదర్శి జేబులో నుండి లక్షల రూపాయలు బిల్లులు పెట్టి వేచి చూసే పరిస్థితి ఏర్పడింది అని కేంద్రం నుండి పంచాయతీ లకు రావాల్సిన 2100 కోట్ల రూపాయలు స్థానిక ఎన్నికల నిర్వహణ లేక ఆగిపోయిన పరిస్థితి ఏర్పడిందని ఎన్నికల నోటిఫికేషన్ కు ముందే అప్పటి సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు చెల్లించి ఎన్నికలు నిర్వహించాలని బి ఆర్ ఎస్ పక్షాన డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో గ్రామాల దుస్థితి అత్యంత దయనీయంగా మారిందని ఈ పరిస్థితి మారాలంటే తక్షణమే పెండింగ్ బిల్లులు చెల్లించి స్థానిక ఎన్నికలు నిర్వహించి గ్రామ పంచాయతీ లకు పాలకవర్గాలను ఏర్పాటు చేయాలన్నారు ఇచ్చిన హామీ అమలు చేసే వరకు బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు మోసపూరిత హామీలతో ప్రస్తుత ప్రభుత్వం పై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లి టిఆర్ఎస్ వైపు చూస్తున్నారు కాబట్టి ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగురా వేసేందుకు బి ఆర్ ఎస్ క్యాడర్ శక్తి వంచన లేకుండా పనిచేసి స్థానిక ఎన్నికల నుండి సమర శంఖం పూరించాలన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆనంద్ రావు మాజీ సర్పంచ్ లు రాజన్న బుర్ర ప్రవీణ్ గౌడ్ గంగారం అంజయ్య మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ సీనియర్ నాయకులు కమలాకర్ రావు నాయకులు హరీష్ రాజేందర్ శంకర్ ధర్మయ్య మారుతి రంజిత్ రాజేష్ భాగ్య సత్తవ్వ లక్షీ ్మ తదితరులు పాల్గొన్నారు

# యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలం

## -మాజీ ఎంపీపీ పెంటయ్య

చందుర్తి ఆగస్టు : 31 ప్రభాతవార్త:



రైతులకు యూరియా సరఫరా లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎంపీపీ,మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిలుక పెంటయ్య అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ యూరియా కొరత నివారించాలని రైతులు చేతులెత్తి కోరిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్ల గా వ్యవహరిస్తుందన్నారు, ఆగస్టు 12న సింగిల్ విండో ఎదుట క్యూలో నిలబడి యూరియా కోసం ఆవేదన వ్యక్తం చేస్తే, కొంత మంది రాజకీయ నాయకుల తోపాటు ఏడిఓ సిరిసిల్ల ఎలాంటి యూరియా కొరత లేదని రాజకీయ లబ్ధి కోసమే గొంతు చించుకొని మాట్లాడినారని అన్నారు. రైతులను విభజించుకుంటూ టోకెన్ల పేరిట, టోపి పెట్టినరన్నారు. ఇప్పటి వరకు యూరియా రాలేదన్నారు. దీనికి అధికారులు సమాధానం చెప్పాలన్నారు. పొలాలు నాటేసి రెండు నెలలు అవుతుంది 50 నుండి 55 రోజుల్లో యూరియా వేస్తారన్నారు. ఇప్పటివరకు యూరియా అందించలేదన్నారు. రైతులకు వెంటనే యూరియా సరఫరా చేయాలని లేనియెడల చలో కలెక్టర్ కార్యక్రమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుమ్మ అంజయ్య నాయకులు ఏరెడ్డి రాజిరెడ్డి.లక్కర్సు మహేష్. దుద్దిళ్ల లచ్చిరెడ్డి, నల్మాసు రవీందర్ రెడ్డి, లింగాల నారాయణ, మల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

# కాలనీలో గణేషునికి ప్రత్యేక పూజలు

## -భక్తులకు అన్నప్రసాద వితరణ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



గణేష్ నవరాత్రుత్స వాల్లో భాగంగా యైటింక్లయిన్‌కాలనీ ఉమా మహేశ్వర ఉత్స వ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేషునికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో దమ్మాల శ్రీనివాస్, శ్రీకాంతచారి, నీలారం సదానందం, ఓదెలు, నరేందర్, సంపత్, అనిల్ రెడ్డి, తిలక్, రాజశేఖర్, అభిలాష్, నవీన్ కుమార్, సత్తిరెడ్డి, సతీష్, రంజిత్ రెడ్డి, వెంకటస్వామి, రఘునాథ్, జల్ది సాయి కృష్ణ, జల్ది సాయి తేజ, సారయ్య, విజయ్, ఇందిరా ప్రేమలత, తులసి, రమా, కీర్తి, సంకీర్తన, సౌజన్య, సుప్రియ, రాణి, అనూష, మోనిక, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# ఎబికెఎంఎస్ పోరాటం ఘన విజయం

-కాంట్రాక్టు కార్మికుల కోసం ముఖ్యమైన నిర్ణయాలు

-సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఫ్ ప్రధాన కార్యదర్శి వై.సారంగపాణి

-సింగరేణిలో కూడా తక్షణమే అమలు చేయాలని డిమాండ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



దేశ వ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలలో జులై 23 నుంచి సెప్టెంబర్ 17 వరకు అ ఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఫ్ (ఎబికెఎంఎస్) చేపట్టిన ఆందోళనలు విజయవంతం అయ్యాయని, ఫలితంగా కోల్ ఇండియా కాంట్రాక్టు కార్మికుల కోసం ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుందని ఎబికెఎంఎస్ అనుబంధ బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఫ్ ప్రధాన కార్యదర్శి వై.సారంగపాణి ఒక ప్రకటనలో తెలిపారు. 481వ కోల్ ఇండియా బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో చట్టబద్ధమైన నిబంధనలు, ఇప్పటికే ఉన్న ప్రయోజనాలతోపాటు కాంట్రాక్ట్ కార్మికులకు అదనపు లాభాలు కల్పించేందుకు ఆమోదం లభించిందని పేర్కొన్నారు. ప్రధానంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన, క్వార్టర్స్, గృహ సౌకర్యం, విద్యా, వైద్య, ఇతర సౌకర్యాలపై ఒప్పందాలు జరిగాయని పేర్కొన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కోల్ ఇండియాలో అమలులోకి వచ్చిన ఈ నిర్ణయాలను సింగరేణిలో కూడా తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# టాస్క్ రీజనల్ సెంటర్‌లో పలు టెక్నికల్ కోర్సులకు శిక్షణ

## -టాస్క్ రీజినల్ సెంటర్ ఇంచార్జీ టి.కౌసల్య

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

టాస్క్ రీజనల్ సెంటర్లో పలు టెక్నికల్ కోర్సులకు శిక్షణ అందిస్తున్నామని టాస్క్ రీజినల్ సెంటర్ ఇంచార్జీ టి.కౌసల్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న టాస్క్ రీజనల్ సెంటర్ నందు పలు టెక్నికల్ కోర్సులకు ఉచితంగా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. జావా వెబ్ డెవలప్మెంట్ పైతాన్ సి, సిప్లస్‌ప్లస్, హెచ్‌టిఎంఎల్, సిఎస్ఎస్, జావా స్క్రిప్ట్, టాలీ విత్ జిఎస్టి, ఆప్టిట్యూడ్ రీజనింగ్ సాఫ్ట్ స్కిల్స్ పై కోచింగ్ అందిస్తామని తెలిపారు. జిల్లాలో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులు సెప్టెంబర్ 2 లోపు టాస్క్ సెంటర్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, టాస్క్ నందు శిక్షణ పొందిన అభ్యర్థులకు మంచి ప్యాకేజీలతో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు 9059506807 నెంబర్ నందు సంప్రదించాలని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# దివ్యాంగులకు దివ్యాంగులే చేయూత

ఇల్లందు అర్బన్, ఆగస్టు 31, ప్రభాతవార్త :

ఆపదలో ఉన్న తోటి దివ్యాంగుడిని ఆదుకునేందుకు దివ్యాంగులే వారి ఐక్యతను చాటుతూ వారికి తోచిన ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. వివరాలు ఎలా ఉన్నాయి పట్టణంలోని ఒకటో వార్డ్ సత్యం పురం గ్రామానికి చెందిన దివ్యాంగుడు రవీందర్ రెడ్డి హీనతతో బాధపడుతున్నాడు. కొత్తగూడెం జిల్లా వైద్యశాలలో నాలుగు రోజులు చికిత్స చేయించుకొని ఇంటికి తిరిగి వచ్చిన రవీందర్ రెడ్డి కి తదుపరి చికిత్స నిమిత్తం 4 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తల్లిదండ్రులు లేని దివ్యాంగుడైన రవీందర్ రెడ్డి జీవనం భారంగా మారింది ఈ క్రమంలో పరిస్థితిని గుర్తించిన ఆ సంఘం ఆర్థిక చేయూతను అందించేందుకు ముందుకు వచ్చారు.ఈ దయనియా పరిస్థితిని అర్థం చేస్కోని ఆర్థికంగా కొంత వరకు సహాయం చేయడానికి ముందుకు వచ్చి దివ్యాంగులు అందజేసిన నగదు మొత్తాన్ని రవీందర్ రెడ్డి కి అందజేశారు.

# రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దహనం చేసిన బిజెపి శ్రేణులు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దహనం చేసిన బిజెపి శ్రేణులు పట్టణంలో పాత బస్టాండ్ వద్ద ఆదివారం భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తల్లి మీద అన్చిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించి సామాజిక విలువలు నేర్పిన మాతృమూర్తి మీద రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ దిష్టిబొమ్మను దానం చేయడం జరిగింది. విలువలు లేని వ్యక్తి కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ అని రాహుల్ గాంధీ తక్షణమే క్షమాపణ చెప్పాలని రాహుల్ గాంధీ కి తాత ఫిరోజ్ ఖాన్ గురించి తెలుసుగాని ఈ దేశం గురించి తెలియని అజ్ఞాని రాహుల్ గాంధీ పై బొడ్ల రమేష్ ఆగ్రహారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధోనికెల నవీన్ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకేటి విజయ్ మర్రి నందకిషోర్ పట్టణ ఉపాధ్యక్షులు బొడ్ల నాగేష్ జుంగుల అనిల్ సుంకే అశోక్ తోగిటి రమేష్ బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి బొడ్ల నరేష్ మరంపల్లి శ్రీనివాస్ తోకల సత్యనారాయణ బొడ్ల ఆనంద్ దండికే నరసయ్య బి అనిల్ కాదాస్తు శ్రీనివాస్ గౌతమ్ గుండవేని శేఖర్ భోగ తిలక్ బుర్ర హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపియస్ ను రద్దు చేసి పాత పెన్షన్ ను అమలు చేయాలి

**-టి.జి.యు.యస్ జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు**

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త :



సిపియస్ ను రద్దు చేసి పాత పెన్షన్ ను అమలు చేయాలి. ఆదివారం ఉద్యోగ,ఉపాధ్యాయులు పదవీ విరమణ చేసిన తరువాత ఇచ్చే పెన్షన్ కొత్త పెన్షన్ విధానం కాకుండా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టి, జి, యు, యస్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి జరుపుల గోవింద్ లు డిమాండ్ చేశారు.కొత్త పెన్షన్ స్కీమ్ వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిందని వాపోయారు. పెన్షన్ అనేది ప్రభుత్వాలు ఇచ్చే దయాదాక్షిణలు కవాని,ఉద్యోగుల హక్కు అని తెలిపారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి మేనిఫెస్టో లో ఇచ్చిన ప్రకారం సి.పి.యస్ ను రద్దు చేసి పాత పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. సోమవారం జరిగే వివిధ రకాల నిరసన కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొ నాలని కోరారు.

# అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీ గణేష్ యూత్ సభ్యులు

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త :



అన్న ప్రసాద్ కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీ గణేష్ యూత్ సభ్యులు.మెట్పల్లి పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో ఆదివారం నాడు మహా అన్నప్రసాద కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొని అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ ఆ విగ్నేశ్వరుని కృపతో కోరుట్ల నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతోటి ఆయురారోగ్యాలతోటి ఉండాలని ఆ విగ్నేశ్వరుని కోరుకుంటున్నా అని అన్నారు. యువత భక్తి భావంతో ఇలాంటి ఎన్నో మంచి కార్యక్రమాలు చేయాలి అని శ్రీ గణేష్ యూత్ అధ్యక్షుడు బెజ్జారపు నితీష్ ను అభినందించినారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్. బెజ్జారపు శ్రీనివాస్,మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, మెట్పల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ యామ రాజయ్య జగిత్యాల జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు నాయిని సురేష్ గౌడ్, దొంతుల వెంకటేశ్వర్ రావు, ఎలగందుల రాములు,ఆవుట్ల లక్ష్మణ్, ఆధ్యాత్మికవేత్త బెజ్జారపు మురళి. శ్రీ గణేష్ యూత్ సభ్యులు ఆదర్శనగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కింగ్స్ యూత్ ఆధ్వర్యంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు

**-భక్తులకు అన్నదానం**

చందుర్తి ఆగస్టు 31 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలో పోచమ్మ వీధిలో కింగ్స్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడికి ఆదివారం రాత్రి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు, ప్రముఖ ఎన్నారై మోతే బాబు ఆధ్వర్యంలో భారీ మండపాన్ని ఏర్పాటు చేసి గ్రామంలో అతి పెద్ద విగ్రహాన్ని నెలకొల్పి ప్రత్యేక పూజలు చేశారు, మోతే సృజన్ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, నాయకుల పులి సత్య గౌడ్, వట్టిమల రవి, ఈశ్వర్, జగన్, మార్త గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ గణపతి మందిరంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జిల్లా కేంద్రం కరీంనగర్ రోడ్ లోని శ్రీ లక్ష్మీ గణపతి మందిరంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. నిన్న ఐదవ రోజు స్వామి వారికి మూలమూర్తికి, పల, పంచామృత, అభిషేకం వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు శంకరయ్య శర్మ, ప్రముఖ పౌరాణిక పండితులు సబాపతి తీగుళ్ల విష్ణు శర్మ, అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. దీక్షా స్వాములు అందరూ స్వామికి అభిషేకం చేశారు. ఈనాటి కార్యక్రమంలో కోటగిరి అశోక్ కుమార్, జిల్లా ప్రభాకర్, యాదగిరి మారుతి రావు, దీక్ష స్వాములు, భక్తులు పాల్గొన్నారు. మాతలు ప్రత్యేక కోలాటాలు వేస్తూ ఆటపాటలతో అలరించారు.

# మెట్‌పల్లి వార్త

# వై యస్ ఏ ఆధ్వర్యం లో గణనాధునికి ఘనంగా చక్కెర అభిషేకం

మెట్ పల్లి టౌన్ ప్రభాత వార్త:



వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈరోజు వై యస్ ఏ సభ్యుల ఆధ్వర్యం లో ప్రతిష్టించిన వినాయక మంటపంలో ప2భలో హ వినాయకునికి వివిధ రకాల పుష్పాలతో అర్చన మరియు ప2భమృత ల తో వేదపండితులు వీడుమోళి ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు అనంతరం చక్కరతో అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో పూధరి శ్యామ్ సుధాకర్, శ్రీనివాస్, నర్సై గౌడ్, గటుక రవి అరవింద్ చిన్నయ్య శ్రీను కృష్ణ ప్రసాద్ శ్రీదర్ ఇల్లేందుల బంగ్లా శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు

# అభివృద్ధి పనులకు భూమి పూజ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం గ్రామానికి మంజూరైనా 10,35,000/ రూపాయలన అభివృద్ధి పనులకి బీజేపీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు బాయి లింగారెడ్డి ఆదివారం భూమి పూజ నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇబ్రహీంపట్నం ముదిరాజ్ రెండు సంఘాలకు 5లక్షలు, గంగపుత్ర సంఘానికి 4లక్షలు, పంచముఖి హనుమాన్ ఆలయం దగ్గర 1,35లక్షల నిధులు నిజామాబాదు ఎంపీ అరవింద్ ధర్మపురి నిధుల నుండి మంజూరు చేశాడని వివరించారు. మండలం లో ఇంకా వివిధ గ్రామాలకు నిధులు మంజూరు చేసాడని తెలిపారు. అరవింద్ మాట ఇస్తే మాట మీద నిలబడే నాయకుడని రానున్న స్థానిక ఎన్నికలలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, అన్ని స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం జడ్పీటీసీ, ఎంపీపీ స్థానం గెలిపించి నిజామాబాదు ఎంపీ ధర్మపురి అర్వింద్ కానుకగా ఇస్తామని అన్నారు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజలకు ఇదేశం లో నిలవా నీడలేని ప్రజలు ఉండకూడదని ప్రధానమంత్రి అవసయోజన పథకం అమలు చేసి ప్రతి పేద కుటుంబానికి ఇల్లుమంజూరు చేసారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు మర్చిపోయి ఇష్టం వచ్చినట్లు నాయకులు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వనికి చిత్తశుద్ది ఉంటే ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. ప్రజల కోసం మాట్లాడని బిఆర్ యస్ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ రావు ప్రతిపక్ష హోదాలో కూర్చునే హర్హత లేదని విమర్శించారు. 10 సంవత్సరలు ప్రజలను మాయమాటలు చెప్పారని ప్రజలు ఆ పార్టీ కి తగిన గుణపాఠం చెప్పారని రానున్న రోజులో తెలంగాణ లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్ర అభివృద్ధి చేసుందుతుందని, ప్రజలందరూ బీజేపీ కి అండగా ఉండి బీజేపీ ఒకసారి అవకాశం ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమం జిల్లా నాయకులు శ్రీధర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు సుంచురణధీర్, వెంకటేష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు గుండేటి సతీష్, మండల నాయకులు పుస్కె రాజారెడ్డి, నరేందర్, మహేందర్, సురేష్, కిరణ్, మహేందర్, ముదిరాజ్ సంఘాల సభ్యులు, గంగపుత్ర సంఘ సభ్యులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ చిత్రపటానికి క్షీరాభిషేకం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చిత్రపటాన్ని దహనం చేయడాన్ని నిరసిస్తూ గంభీరావుపేట మండల కేంద్రంలో రాహుల్ గాంధీ చిత్రపటానికి ఆదివారం పాలాభిషేకం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ హమీద్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఓట్ చోర్ గద్దె చోర్ అనే నినాదంతో బీహార్ లో దేశ ప్రజల సహకారంతో పెద్ద ఎత్తున చేపడుతున్న యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతుంటే యాత్రను ఎలాగైనా ఆపాలని అనని మాటలను అన్నారని కుట్ర పన్నారని ఆరోపించారు. సోషల్ మీడియాలో ఫేక్ వీడియోలు పెట్టి వాట్స్ అప్ బ్యాచ్ శునకానందం పొందుతున్నారని మండిపడ్డారు. బీజేపీ నాయకుల బుద్ధి ఇప్పటికైనా మారి దేశం యొక్క అభివృద్ధి గురించి ఆలోచించాలన్నారు. వీరికి ఎంతసేపు ఓట్ల చోరీతో ఎలా గెలవాలి, మతాల మధ్య ఎలా చిచ్చు పెట్టాలి అన్న ఆలోచన తప్ప వారికి ఇంకే పని లేదని విమర్శించారు. యూరియా కేంద్ర



ప్రభుత్వం పంపిస్తే రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందని లెక్కలతో సహ వ్యవసాయ శాఖ మంత్రి వివరిస్తే కేటీఆర్ కు ఆమాత్రం తెలియకుండా ప్రభుత్వంపై మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, నాయకులు ప్రభాకర్, అంజిరెడ్డి, శంకర్, పార్టీ సీనియర్ నాయకులు లక్కిరెడ్డి ప్రతాపరెడ్డి, గోపగారి లక్ష్మీ నారాయణ గౌడ్, మల్లయ్య, ప్రవీణ్, రాజు గౌడ్, కుమార్, గణేష్, రా జిరెడ్డి లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు నగదు ప్రోత్సాహకం

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

మండలంలోని వల్లంపట్ల, ఓబులాపూర్,అనంతారం, వంతడుపుల, పెద్దలింగాపూర్, తాళ్ల పెల్లి, సోమారం పేట, ఇల్లంతకుంట,వెల్జిపూర్,రేపాక గ్రామాల పాడి రైతులకు కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో ఆదివారం నగదు ప్రోత్సాహకం అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అగ్రహారం మేనేజర్ జి.రవీందర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పాడి రైతుల అభ్యున్నతి కోసం కరీంనగర్ డెయిరీ పలు సంక్షేమ పథకాలు అందిస్తుందని,దానిలో భాగంగా మేలు రకమైన సంకరజాతి పశువుల నుండి వచ్చిన సార్టెడ్ సెమన్ ద్వారా పుట్టిన ఆడ దూడలకు 135 మంది రైతులకు 50 కిలోల దూడల దాన,500 చొప్పున వివిధ గ్రామాలకు చెందిన పాడి రైతులకు 67 వేల 500 రూపాయలు నగదు అందించారు.పాడి రైతు భరోసా స్కీంలో చేరిన పిల్లలకు స్కాలర్ షిప్ 29 మంది విద్యార్థులకు గాను



ఒక్కరికి 8 వందల రూపాయల చొప్పున 23 వేల 200 రూపాయలు పంపిణీ చేశారు.బహువార్షిక పశుగ్రాసం సాగు చేసుకున్న 36 మంది పాడి రైతులకు 61 వేయి 500 పారితోషకం అందించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం.సి.సి అసిస్టెంట్ మేనేజర్ రాజిరెడ్డి,రూట్ సూపర్వైజర్లు సి.హెచ్ వెంకట్ రాంరెడ్డి,కత్తి బాలయ్య,గుర్రం సతీష్ రెడ్డి,వెటర్నరీ




## కాంగ్రెస్ తోనే బీసీలకు న్యాయం

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



బిసి లకు స్థానిక సంస్థలలో 42!! రిజర్వేషన్లు అమలు చేసేందుకు బిల్లు ఆమోదించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని నియోజక వర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు వినయ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. బిసి సమాజం తరపున హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. చరిత్రలో ఎన్నడు లేనివిధంగా బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కొరకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాన్ని స్వాగతిస్తు,రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక జెడ్పి చైర్మన్లు యంపిపిలు, బిసి లు అయ్యే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వైభవంగా గణపతి హోమం సామూహిక కుంకుమార్చ

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



గౌరీ తనయుడు విఘ్నేశ్వరుని మండపంలో ఆదివారము గణపతి హోమం సామూహిక కుంకుమార్చన వైభవంగా జరిగింది. గణేష్ నవరాత్రి ఉత్సవాల ఐదవ రోజున గంభీరావుపేట మండల కేంద్రంలోని రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రెడ్డి సంఘ భవనంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ ముందుగా గణపతి హోమం నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్నారు. కుంకుమార్చన అనంతరం పెద్ద ఎత్తున మహిళలు భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరునికి మంగళహారతులు సమర్పించారు. ఈ సందర్భంగా పలువురికి అన్న ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

గంభీరావుపేట మండల కేంద్రంలో మృతి చెందిన కాంగ్రెస్ నాయకుడు జంగం రాజు కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు ఆదివారము తమ వంతు ఆర్థిక చేయూతను అందించారు. సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి రూ. 5 వేలు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి రూ. 2 వేలు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.



## వినాయక మండపంలో మాజీ ఎంపీపీ పూజలు


*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



ఇల్లంతకుంట మండల కేంద్రంలోని హనుమాన్ నగర్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మండల మాజీ ఎంపీపీ వుటుకూరి వెంకట రమణారెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు శాలువాతో ఘనంగా ఎంపీపీని సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి సంజీవ్,నాయకులు చిట్టి ప్రదీప్ రెడ్డి,తిప్పారపు రమేష్, నాగరాజు,బండారి దేవయ్య, మామిడి శ్రీనివాస్,మొగిలి బాబు,అజయ్,గొడుగు హరికుమార్,దయ్యాల రామకృష్ణ,బొల్లం శ్రీనివాస్, చంద్రం,నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత.

*తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*



తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన ముద్రకోల లోకేష్ అనే యువకుడు గత ఆరు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందగా నిరుపేద అయిన లోకేష్ కుటుంబానికి 28,500 రూపాయల ఆర్థిక సహాయాన్ని స్థానిక క్రికెట్ అసోసియేషన్ సభ్యులు అందజేశారు.ఈ సందర్భంగా కదారి నవీన్ రెడ్డి మాట్లాడుతూ మా అప్ప మిత్రుడు,క్రికెట్ అసోసియేషన్ సభ్యుడు దూరం అవడం చాలా బాధాకరమని అన్నారు.మిత్రుడు లోకేష్ కుటుంబానికి క్రికెట్ అసోసియేషన్ సభ్యుల తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కదారి నవీన్ రెడ్డి,బాలసాని రామ్, అల్వాల పృధ్వి,బూర సాయి,ఆల్వాల ప్రేమ్,సుద్దాల హరీష్,జిందం మని,వేముల లోకేష్ తదితరులు పాల్గొన్నారు..

## సిరిసిల్ల వరద బాధితులకు రూ.10 లక్షల సాయం

*సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త*

అకాల వర్షాలు, వరదలతో నష్టపోయిన జిల్లాల ప్రజలను ఆదుకోవాలంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు ఇచ్చిన పిలుపు మేరకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. అకాల వర్షాలతో నష్టపోయిన సిరిసిల్ల జిల్లా ప్రజలను ఆదుకునేందుకు రూ.10 లక్షల రూపాయలను అందజేయనున్నట్లు ప్రకటించారు. ఎంపీ లాడ్స్ నిధుల నుండి ఈ మొత్తాన్ని సంబంధిత సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కు త్వరలోనే అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంతోపాటు ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. అకాల వర్షాలతో సిరిసిల్ల జిల్లాలో భారీ ఎత్తున నష్టం సంభవించిందన్నారు. రైతులకు పెద్ద ఎత్తున పంట నష్టం సంభవించిందని, పలువురు నిరాశ్రయులయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎంపీ లాడ్స్ నిధుల మొత్తాన్ని సిరిసిల్ల జిల్లా బాధితులను ఆదుకునేందుకు జిల్లా కలెక్టర్ ద్వారా ఖర్చు చేయనున్నట్లు పేర్కొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త*

..తంగళ్ళపల్లి మండల ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులుగా కొక్కుల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా కొక్కుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.నూతన అధ్యక్షులుగా ఎన్నుకున్న మండల పాఠశాలల నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ముదిరాజ్ సంఘ భవనం ప్రారంభం

*..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*

.తంగళ్ళపల్లి మండలం చిన్నలింగాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘ భవనాన్ని ముదిరాజ్ సంఘం నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నేతలు మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం అభివృద్ధికి,ఐక్యతకు,బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ముదిరాజులు రాజకీయంగా ఎదిగి అన్ని రంగాల్లో రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చొక్కాల రాము,జిల్లా మత్స్యశాఖ చైర్మన్ చొప్పరి రామచంద్రం,బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి,బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి,మాజీ ఎంపిటిసి బైరేనేని రామ్,తంగళ్ళపల్లి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పశువుల తిరుపతి,జంగ పెల్లి శేఖర్,తంగళ్ళపల్లి మత్స్యశాఖ డైరెక్టర్ కూనవేణి పరశురాములు,బొజ్జ కనకయ్య,సారుగు నరేష్, కరుణాల భద్రాచలం,వంకాయల కార్తిక్,చుక్క రాజశేఖర్,మునిగల రాజు,చిన్న లింగాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రేగుల అనిల్ కుమార్,పిట్ల రవి,ఆంజనేయులు,బాలయ్య,ఎల్లయ్య, పరశురాములు,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలి

■ జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:






సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు. జగిత్యాల పట్టణంలో సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసంలో ఆదివారం శాశ్వత బియ్యం దాతల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ బిఎస్ లత పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బిఎస్ లత చేతుల మీదుగా వాల్మీకి ఆవాసానికి 60 క్వింటాళ్ల బియ్యాన్ని అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామీణ నిరుపేద విద్యార్థులకు ఉచితంగా చక్కటి వసతి, భోజనం ఇతర సదుపాయాలు కల్పించి విలువలతో కూడిన విద్యను అందిస్తూ వారిని ఉన్నతంగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయం అన్నారు. వాల్మీకి ఆవాసానికి తమ వంతు సాయంగా ప్రతి సంవత్సరం పిల్లలకు అవసరం అయిన బియ్యాన్ని అందించేందుకు ముందుకు వచ్చిన శాశ్వత బియ్యం దాతల సభ్యులను అదనపు కలెక్టర్ అభినందించారు. సమాజంలోని అట్టడుగు వర్గాలు ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తారని అలాంటి వారందరికీ సహాయం అందించడం ఏ ప్రభుత్వాల వల్ల కూడా సాధ్యం కాదన్నారు. సమాజంలోని అందరి అవసరాలను ప్రభుత్వాలు కొంతమేరకే తీర్చే అవకాశం ఉంటుందన్నారు. సామాజిక స్పృహ కలిగిన ఇలాంటి దాతలు ముందుకు వచ్చి వారిని ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. విద్య ద్వారానే పేదరికంతోపాటు సమాజంలోని అనేక రుగ్మతలను రూపు మాపవచ్చన్నారు. గత 32 సంవత్సరాలుగా సామాజిక స్పృహ కలిగిన దాతల సహకారంతో గ్రామీణ నిరుపేద విద్యార్థులకు భారతీయ సంస్కృతి విలువలతో కూడిన విద్యను అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న వాల్మీకి ఆవాస నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఆవాస అధ్యక్షులు జిడిగే పురుషోత్తం, ఆవాస కోశాధికారి సిరిపురం శ్రీనివాస్, ఎలగందుల కైలాసం, సభ్యులు అశోక్ రావు, సంపూర్ణాచారి, గౌరిశెట్టి హరీష్, గుండా సురేష్, వెంకటేశ్వరరావు, లక్ష్మీ మనారాయణ తో పాటు శాశ్వత బియ్యం దాతలు నూనె శ్రీనివాస్, వావిలాల శేఖర్, దువ్వ రాజు, ఉత్తూరి ఈశ్వర్, యాంసాని సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల పట్టణంలో మరియు రాయికల్ మండలం ఇటిక్యాల్, రాయికల్ పట్టణంలో జగిత్యాల రూరల్ మండలంలో గణనాథున్నీ దర్శనం చేసుకున్నారుగణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఇటిక్యాల, రాయికల్ పట్టణంలో ఘనంగా అలంకరించిన గణనాథ మండపాలను మాజీ మంత్రి జీవన్ రెడ్డి సందర్శించారు. అంబేద్కర్ యువజన సంఘం, రాక్ స్టార్ యూత్, పద్మశాలి సేవా సంఘం రాయికల్ పట్టణంలోని మేరు సేవ సంఘం మరియు పలు యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాల్లో ఆయన భక్తులతో కలిసి వినాయకుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

### యువజన సంఘాల సేవను ప్రశంసించిన జీవన్ రెడ్డి

ఈ సందర్భంగా మాట్లాడిన జీవన్ రెడ్డి "గణనాథుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా సౌఖ్యం, అభివృద్ధి, శాంతి నెలకొనాలి" అని ఆకాంక్షి ంచారు. యువజన సంఘాలు ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో ముందుండి పనిచేయడం ఎంతో అభినందనీయమని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే ప్రతి కార్యక్రమంలో యువత శ్రద్ధ చూపడం అవసరమని చెప్పారు.

### అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

అన్నప్రసాద కార్యక్రమంలో జీవన్ రెడ్డి భక్తులతో కలిసి భోజనం చేశారు. ప్రజలతో కలసి మమతతో మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకున్నారు. "ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటాను. అభివృద్ధి దిశగా కృషి చేస్తాను" అని ఆయన హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మండల్ కాంగ్రెస్ నాయకులు, ఇటిక్యాల కాంగ్రెస్ నాయకులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద వైద్య ఖర్చులకు రూ.1.22 లక్షలు సాయం

సారంగాపూర్ ప్రభాత వార్త :

కొన్నేళ్ళ క్రితం రెండు కిడ్నీ లు చెడిపోయి మంచానికి పరిమితమైన నిరుపేద బాధితుడికి వైద్య ఖర్చుల కోసం ఫేస్ బుక్ మిత్రులు రూ.1.22 లక్షలు సాయం అందించారు.వివరాలు ఇలా ఉన్నాయి. సారంగాపూర్ మండల కేంద్రానికి చెందిన నలువాల రాయపోచయ్య గతంలో కూలి పని చేస్తూ భార్య, పిల్లల్ని పోషిస్తూ వచ్చాడు. సుమారు మూడేళ్ల క్రితం రాయపోచయ్యకు రెండు కిడ్నీలు చెడిపోవడంతో పనిచేయని స్థితి ఏర్పడింది. దాంతో భార్య గంగమ్మ కూలి పని చేస్తుండగా, భర్త వైద్య ఖర్చులు భారంగా మారాయి. వీరి దీన పరిస్థితిని ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ తెలుసుకొని ఆగస్టు 4న ఫేస్ బుక్ లో పోస్ట్ చేస్తూ బాధితుడి వైద్య ఖర్చులకు సహాయం అందించాలని కోరాడు. దాతలు స్పందించి గంగమ్మ బ్యాంకు ఖాతాకు రూ. 1.22 లక్షలు విరాళాలు అందించారు. ప్రస్తుత వైద్య ఖర్చులకు వాటిలో నుండి కొంత మొత్తాన్ని జగిత్యాల బ్యాంక్ అధికారుల చేతుల మీదుగా గంగమ్మకు పంపిణీ చేయించారు. మిగతా డబ్బులు ఆమె బ్యాంకు ఖాతాలో నిల్వ ఉంచినట్టు రమేష్ తెలిపాడు.






## పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం

- పెన్షనర్ల జిల్లా ఎన్నికలు ఏకగ్రీవం
-5వ సారి జిల్లా అధ్యక్షుడుగా హరి ఆశోక్ కుమార్ ఎన్నిక ఏకగ్రీవం

జగిత్యాల టౌన్ ప్రభాత్ వార్త:










పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి టి.పి.సి.ఎ.రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో రాజీలేని పోరాటం చేస్తామని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు. ఆదివారం ఆ సంఘం జిల్లా కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. సీనియర్ సిటీజేన్స్ జిల్లా కార్యాలయంలో జరిగిన ఈ ఎన్నికల్లో 5వ సారి హరి ఆశోక్ కుమార్ పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రిటైర్డ్ జిల్లా అధికారి పబ్బా శివానందం ఎన్నికల అధికారిగా వ్యవహరించగా జిల్లా అధ్యక్షుడుగా హరి ఆశోక్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పి.సి.హన్మంత రెడ్డి, కోశాధికారిగా గౌరిశెట్టి విశ్వనాథం, అసోసియేట్ అధ్యక్షుడుగా బొల్లం విజయ్, ఉపాధ్యక్షులుగా వెల్ముల ప్రకాష్ రావు, కె.సత్యనారాయణ, ఏ.విజయలక్ష్మి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఎం డి.యాకూబ్, బి.కరుణ, సయ్యద్ యూసుఫ్, సంయుక్త కార్యదర్శులుగా దిండిగాల విఠల్, ఎం.డి.ఇక్బాల్, కే.గంగాధర్, కార్యవర్గ సభ్యులుగా 12 మంది వి.మురళీదర్, వి.దేవేందర్ రావు, ఎస్.దుబ్బేష్, ే s.నారాయణ, కే.గంగారెడ్డి, బి.నర్సయ్య, జి.చంద్రయ్య, ఎ.వీరారెడ్డి, టి.బ్రహ్మయ్య, కే.సత్యనారాయణ, ఈ.రాములు, ఎన్.సంజీవ రావు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికయిన కార్యవర్గ ప్రతినిధులకు రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రిటి.జీవన్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్, కోరుట్లఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లు ఫోన్ ల ద్వారా శుభా కాంక్షలు తెలిపారు. టీ జీ ఈ.జేఏసీ జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి, రెవెన్యూ( ట్రెసా) జిల్లా అధ్యక్షుడు ఎం.డి.వకీల్ ఆధ్వర్యంలో వారి కార్యవర్గాలు, మాజీ మున్సిపల్ చైర్మన్ జీ.ఆర్.దేశాయ్, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి, రాయికల్, ధర్మపురి, మల్యాల పెన్షనర్స్ సంఘాల ప్రతి నిధులు బి.రాజేశ్వర్, పి.శివానందం, రాజ్ మోహన్, ఏనుగంటి రాములు, కండ్లే గంగాధర్, ఎం.డి.యాకూబ్, లు ఘనంగా సన్మానించారు.

## వినాయకుడిని దర్శించుకున్న మాజీమంత్రి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని పలు వార్డులలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలలోని గణనాథున్ని ఆదివారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండప నిర్వహకులతో మాట్లాడారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు

# ఉద్యోగంలో చేసిన సేవలు స్థిరస్థాయిగా గుర్తింపు

**-ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి**

**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





ఉద్యోగంలో చేసిన సేవలు చిరస్థాయిగా గుర్తింపునిస్తాయని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలోని ఎస్ వి ఎల్ అర్ గార్డెన్ లో మాల్యాల6 వెంకట్ రెడ్డి బీసీ వసతి గృహ సంక్షేమ గ్రేడ్ 1 అధికారిగా వెంకట్ రెడ్డి పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ వెంకట్‌రెడ్డి సేవలు వివరించారు, తన ఉద్యోగం లో విధులు నిర్వహిస్తున్న సమయంలో విద్యార్థిని విద్యార్థులను క్రమశిక్షణ తో విద్యనభ్యసించడంతోనే ఎంతోమంది విద్యార్థులు నేడు ఉన్నత స్థానంలో ఉన్నారని పేర్కొన్నారువెంకట్ రెడ్డి సన్మానించారు వెంకట్ రెడ్డి నాకు మంచి ఆప్తుడు నాకు అన్ని విధాల తోడు ఉన్నారు తన సేవలను పొందని వారు ఎవరు ఉండరు అని అన్నారుపలువురు మిత్రులు బంధువులు వెంకట్రెడ్డి చేసిన సేవలు కొనియాడు ఆరు అనంతరం కుటుంబ సభ్యులను శాలువాతో సన్మానం చేశారు. వెంకట్ రెడ్డికి మిత్రులు శ్రేయోభిలాషులకు కుటుంబ సభ్యులుపదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆటో డ్రైవర్ రాజేందర్ నిజాయితీ

## ఆటోలో మర్చిపోయిన బంగారం బ్యాగు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన కనకం రాజేందర్ అనే వ్యక్తి కరీంనగర్ లో ఆటో నడుపుతు జీవనం కొనసాగిస్తూ ఉంటాడు వృత్తిలో భాగంగా ఆదివారం ఆటో నడుపుతుండగా గీతాభవన్ వద్ద ఓ ముస్లిం మహిళ ఆటో ఎక్కి దిగే సమయంలో హ్యాండ్ బ్యాగు మరచి పోయింది తిరిగి వస్తున్న క్రమంలో బ్యాగును గుర్తించిన రాజేందర్ వెంటనే ఆమెను దింపేసిన స్థలానికి వెళ్లి వారికి అందించారు ఆ బ్యాగ్ లో సుమారు 4 తులాల ఆభరణాలతో పాటు కొంత నగదు నిజాయితితో బ్యాగ్ వారి వద్దకు చేరవేసిన ఆటో డ్రైవర్ రాజేందర్ పలువురు అభినందించారు. కన్నీరు మున్నీరైనా కుటుంబ సభ్యులు అనారోగ్య బారిన పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తమ కుటుంబంలో ఒకరిని కాపాడేందుకు బంగారాన్ని తాకట్టు పెట్టి తీసుకెళ్దాం వెళ్లిన వారికి బంగారం కనిపించే పోయేసరికి ఒక్కసారిగా దుఃఖ సాగరంలో మునిగిపోయింది ఆ మహిళ, కొంతసేపటి తర్వాత అక్కడికి వెళ్లిన రాజేందర్ మీ హ్యాండ్ బ్యాగ్ నా ఆటోలో మరిచిపోయారని ఆయనకు అందజేయడంతో ఆమె బాధతో కన్నీటిపర్వంతమైనది పోయిందనుకున్న నగలు ఇంటికి వచ్చి ఇవ్వడంతో ఆటో డ్రైవర్ రాజేందర్ నిజాయితీకి ఒక్కసారిగా ఫిదా అయింది.

## మల్లన్న గుడికి బోర్ వెల్ మంజూరు

**-కేంద్ర మంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు**

మానకొండూర్: ప్రభాతవార్త :

మండలంలోని కొండపల్కల గ్రామానికి కరీంనగర్ ఎంపి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బోర్ వెల్ మంజూరు చేశారు. గ్రామంలోని మల్లిఖార్జున స్వామి ఆలయానికి బోర్ వెల్ కావాలని కేంద్ర మంత్రి సంజయ్ ను అడగగానే బోర్ వెల్ మంజూరు చేసినట్లు మాజీ ఎంపీటీసీ సభ్యుడు గుర్రాల వెంకట్ రెడ్డి తెలిపారు. మంజూరు అయిన అనంతరం మల్లన్న గుడి వద్ద బోర్ వెల్ వేశారు. బోర్ వెల్ మంజూరుకు కృషి చేసినందుకు మాజీ ఎంపీటీసీ సభ్యుడు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకట్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి, కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు రంగు భాస్కరా చారి, బిజెపి నాయకులు రావుల శంకరా చారి, దూలం కిరణ్ గౌడ్, అడప రవి, రంగు సంపత్ గౌడ్, శీలం కుమార్ యాదవ్, గ్రామ బిజెపి నాయకులు, కార్యకర్తలు, యాదవ సంఘం నాయకులు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.



## కాంగ్రెస్ యువజన నేతలకు కృతజ్ఞతలు

**-యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా**

**జిల్లా కోఆర్డినేటర్ సతీష్**

మానకొండూర్, ప్రభాతవార్త :



జిల్లా కాంగ్రెస్, యువజన నేతలకు యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ ముక్కెర సతీష్ ఆదివారం ప్రకటన ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. తన నియమాకానికి సహక రించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మజీద్ ఖాన్, రాష్ట్ర సెక్రటరీ ఉమ్మేత్తుల శ్యాంసుందర్, మానకొండూరు మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, జిల్లా జనరల్ సెక్రెటరీ తాళ్లపల్లి సంపత్, యూత్ కాంగ్రెస్ నాయకులు గుర్రం శ్రీనువాసు, తాళ్ల పెల్లి శ్రీకాంత్, అరవింద్, సిద్ధార్థ, కాంగ్రెస్ నేతలకు రుణపడి ఉంటానని ముక్కెర సతీష్ అన్నారు.

## సిరిసిల్లలో

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ



తల్లిని అవమానించేలా చేసిన అసభ్యకర వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం సిరిసిల్ల పాత బస్టాండు సంజీవయ్య విగ్రహం సమీపంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి కాంగ్రెస్ పార్టీ దురహంకార రాజకీయాలను తీవ్రంగా ఖండించారు. ఈ నిరసన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, పండుగ మాధవి, నాయకులు నరసయ్య కొండ నరేష్, మోర శ్రీహరి, మెరుగు శ్రీనివాస్, దేవరాజ్, మ్యాన రాంప్రసాద్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ వార్త

## అలుగునూర్‌లో అన్నదానం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిదో డివిజన్ అలుగునూర్ లో పెద్దమ్మ వాడలోని పెద్దమ్మ దేవాలయం ఆవరణలో ఉన్న విఘ్నేశ్వర ఆలయం వద్ద వినాయక యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినా యక యూత్ సభ్యులు చౌదరి పరుశురాములు, ద్వావా శ్రీనివాస్ రెడ్డి, పంతంగి రవి, గడ్డం అనిల్, పుట్ట రవి, కొమ్మ అనిల్, గడ్డం అరవింద్, వాడ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ నగర్‌లో

## బిజెపి బూత్ కమిటీ నియామకం

మానకొండూర్, ప్రభాతవార్త:



మండల పరిధిలోని శ్రీనివాస్ నగర్ గ్రామంలో బిజెపి 16వ బూత్ కమిటీ ఇంచార్జ్ దూలం కిరణ్ గౌడ్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మియాపురం లక్ష్మణచారి ఆధ్వర్యంలో ఆదివారం నూతన కమిటీ నియమించారు. గ్రామ బూత్ అధ్యక్షుడు పోలవేణి అనిల్, ప్రధాన కార్యదర్శి తాటి లింగ సతీష్, సోషల్ మీడియా కన్వీనర్ దినేష్, ఉపాధ్యక్షులు పురం సంజీవ్, భాష వేణి సంపత్, ఆవుల శ్రీనివాస్, సంపత్, వినోద్, సంపత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణేషుని మండపం వద్ద

## కుంకుమార్చ అన్నప్రసాద వితరణ

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాల గణపతి మండపంలో ఆదివారం ఘనంగా కుంకుమార్చన నిర్వహించారు. కృష్ణవేణి స్కూల్ 2డెరెక్టర్ మంజుల శ్రీనివాస రెడ్డి, మహిళలు పెద్ద సంఖ్య పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుని కుటుంబానికి చేయూత

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:
ఇటీవల రోడ్డు ప్రమాదంలో హుజురాబాద్ పట్టణానికి చెందిన బొడిగె సందీప్ మృతి చెందాడు. సందీప్ తండ్రి బొడిగె తిరుపతి కి 1994 –



1995 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన బాల్యమిత్రులు ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి బొడిగె తిరుపతి చదువుకోగా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తన కుమారుడు సందీప్ మృతి చెందాడు. కాగా సందీప్ కు ఇద్దరు చిన్నారులు ఉండడంతో వారిని మానవతా దృక్పథంతో ఆదుకోవాలని కొందరు మిత్రులు ఆదివారం పిల్లలకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం మృతుని తండ్రి తిరుపతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు మోరే కుమార్, గోస్కుల చందు, అలిసిని శశి భూషణ్, చీకోటి వెంకట రమణ, పిన్ రెడ్డి రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి హ్యాండ్ రైటింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని ప్రణీత


జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:
బోధన ప్రోగ్రాంలో భాగంగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ ప్రారంభించిన



ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్ అసోసియేషన్ భాగస్వామ్యంతో పాఠశాల స్థాయి మండల స్థాయి జిల్లా స్థాయిలో హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్స్ కండక్ట్ చేయడం జరిగింది. దాంట్లో భాగంగా జమ్మికుంట మండల స్థాయిలో జరిగిన హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్ లో పి. ప్రణీత 6వ తరగతి జెడ్పీహెచ్ఎస్ మడిపల్లి పాఠశాల నుండి జిల్లా స్థాయిలో జరిగే హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్స్ కి సెలెక్ట్ కావడం జరిగింది. మడిపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ప్రణీతను అభినందించారు.

## గణేశునికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:
జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన పలు మండపాలలో గణేశుడిని ప్రతిష్టించగా ఆదివారం జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర రావు, జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్ గణేషుడిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పలు వినాయక మండపాల వద్ద జరిగిన మహా అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, మాజీ కౌన్సిలర్లు పొనగంటి మల్లయ్య, పొనగంటి రాము, గాజుల భాస్కర్, బిఆర్ఎస్ నాయకులు మొలుగు దిలీప్, రామడుగు రవీందర్ రావు, పొనగంటి సందీప్, పొనగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సమస్యలు పరిష్కరించాలి

### -- సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:
జమ్మికుంట మండల కమిటి ఆధ్వర్యంలో స్థానిక మోత్కులగూడెం, దుర్గా కాలనీలలో సిపిఎం బృందం ఇంటింటి సర్వే నిర్వహించి పలు సమస్యలను గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా స్థానిక సమస్యలు పరిష్కరించడం లేదని, దుర్గా కాలనీలోని డ్రైనేజీ సౌకర్యం సరిగా లేక ఇళ్లలోకి మురుగు నీరు వచ్చి పందులు, కుక్కలు, దోమలు వస్తున్నాయని, వీటి బారిన పడి



కాలనీవాసులు ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏరియాలో నల్ల నీళ్లు కూడా రావడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. కొంత మంది దగ్గర ఉన్నటువంటి ఇందిరమ్మ ప్రొసీడింగ్ కాపీలను మళ్లీ వెనక్కి తీసుకోవడం ఏంటి అని, మళ్లీ రీసర్వే నిర్వహించి వారికి వెంటనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సమస్యలన్నింటిని పట్టించుకోని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని యెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటి సభ్యులు జక్కుల రమేష్ యాదవ్, దండిగారి సతీష్, వడ్లూరు కిషోర్ కుమార్, గేరే రాజకుమారి, కన్నం సదానందం తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో మున్సబ్ మెజిస్ట్రేట్ కం జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టును నెలకొల్పాలి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:
జమ్మికుంట పట్టణంలోని వర్తక సంఘం హాల్ లో జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలకు చెందిన న్యాయవాదులు ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జమ్మికుంటలో మున్సబ్ మెజిస్ట్రేట్ కం జూనియర్ సివిల్ జడ్జి కోర్టును నెలకొల్పాలని ఉమ్మడిగా 30 మంది న్యాయవాదులు ఏకాభిప్రాయంతో తీర్మానం చేశారు. జమ్మికుంట పట్టణం, మండలం, వీణవంక, ఇల్లందకుంట మండలాలతో కలుపుకొని సివిల్ క్రిమినల్ కేసులు దాదాపుగా 4000 విచారణలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట సీనియర్ న్యాయవాది శేషాల సారంగపాణి అకాల మరణం చెందగా వారిని గుర్తు చేసుకొని వారి ఆత్మ శాంతించాలని రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వంగల పవన్ కుమార్, ఏబూసి లింగారెడ్డి, పొట్లపల్లి శ్రీధర్ బాబు, నక్క సత్యనారాయణ, కడార్ల సాంబమూర్తి, మొలుగూరి సదయ్య, నూతల శ్రీనివాస్, కనకం తిరుపతి, రావికంటి మధుబాబు, మొలుగూరి పద్మావతి, మ్యాదరి పద్మలత, జోష్ణ దేవి, సుకన్య, శ్రీరామ్ శిరీష, అబ్బరవేణి రాజు, వంశీకృష్ణ గూడెపు, యంగల లింగమూర్తి, అప్పని రాజు, పిట్టల రాజేష్, ముంజాల విజయ్, మోరే కళ్యాణ్, గుండ వరప్రసాద్, నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## కంఠమహేశ్వర కళామండలి ఆధ్వర్యంలో మహా అన్నదానం

### -- సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ ప్రేరణగా నిలవాలి

### -- సిఐ హరికృష్ణ, డాక్టర్ మోటం కుమార స్వామి

కమలాపూర్, ప్రభాత వార్త:
కమలాపూర్ మండల కేంద్రంలోని మార్కెట్ ప్రాంతంలో గల కంఠమహేశ్వర కళామండలి ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమలాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ



సీనియర్ నాయకులు డాక్టర్ మోటం కుమారస్వామి హాజరయ్యారు. ముఖ్య అతిథులు భక్తులకు భోజనం వడ్డించారు. కంఠమహేశ్వర కళామండలి అనేక సంవత్సరాలుగా భక్తుల కోసం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వినాయక నవరాత్రి ఉత్సవాలు చేపడుతూ భక్తి భావాన్ని పెంపొందిస్తున్నందుకు వారిని అభినందించారు. రానున్న కాలంలో ఇంకా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రేరణగా నిలవాలని ముఖ్య అతిథులు కోరారు. ఈ కార్యక్రమంలో కంఠమహేశ్వర కళామండలి సభ్యులు మార్క అశోక్, పబ్బు రామన్న, పచ్చిమట్ల రాజేష్, పెరుమళ్ళ పరశురాములు, మార్క రవి, పెరుమల్ల గోపాల్, బాలసాని లక్ష్మణ్, దూలము తిరుపతి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెంలో శ్రీ సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఇన్స్పెక్టర్ హరికృష్ణ, శ్రీ సిద్ధి వినాయక యూత్ కమిటి సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మా ఊరిని సల్లంగా సూడు గణపయ్య..

### గ్రామపంచాయితీలో.. గణనాథుని హోమాలు, కుంకుమార్చనలు..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:
గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం చెల్పూర్ మేజర్ గ్రామపంచాయితీ ఆవరణలో యువనేస్తం యూత్ ఆధ్వర్యంలో ప్రతియేట నెలకొల్పుతున్న గణనాథుని మంటపంలో 5వరోజు బస్వాంగి సాత్విక్ శర్మ ఆధ్వర్యంలో అశేషంగా తరలివచ్చిన గణేషుని దీక్షలు స్వీకరించిన స్వాములు, మహిళల ఆధ్వర్యంలో లక్ష్మీ గణపతి హోమాలు, మంటపారాధన, ప్రధాన కలశారాధన, కుంకు మార్చనలు ఘనంగా నిర్వహించారు. ఈ యేడు సమృద్ధిగా కురుసిన వర్షాల వల్ల పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఊరు సుబిక్షంగా సుఖశాంతులతో ఉండాలని అనేక మంది యువకులు ప్రత్యేక పూజల్లో పాల్గొని హోమాలు నిర్వహించారు. గ్రామంలో ప్రతియేట గణనాథుని ఆశీస్సులతో ఊరంత సల్లంగా ఉండాలని ఈ తరహా ఆధ్యాత్మిక కార్యక్రమాలు దేశభక్తి సేవ స్ఫూర్తి నేటి యువతలో మరింత వెలుగొందాలని యువనేస్తం యూత్ నిర్వాహకులు సుమంత్, ప్రవీణ్, శివకుమార్, నాగరాజు, అయ్యప్ప, నవీన్, రాకేష్, అభిలాష్, రేవంత్, విశ్వతేజ్, మహేందర్లు పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ పొలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు సభ్యురాలు పంజాల లక్ష్మీలతో పాటు అనేక మంది మహిళలు, నిర్వాహకులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు.



# సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**-ఎస్‌సిఇయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి**

గోదావరిఖని, ప్రభాతవార్త:




సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (ఎస్‌సిఇయూ) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. గోదావరిఖని సిఐటియు కార్యాలయంలో ఆర్జీ 1 బ్రాంచ్ కమిటీ సమావేశం ఆరెపల్లి రాజమోళి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు సొంత ఇంటి పథకం, అలవెన్స్ (పెర్క్స్)పై ఇన్కంటాక్స్, మారు పేర్లు తదితర సమస్యలు పరిష్కరిస్తామని కార్మిక ఓట్లతో గుర్తింపు, ప్రాతినిధ్యం పొందిన సంఘాలు రెండు సంవత్సరాలు గడుస్తున్న నేటికి సమస్యలు పరిష్కరించటంలో విఫలం అయ్యాయని అన్నారు. సమస్యల పరిష్కారం కొరకు మైన్స్, డిపార్ట్మెంట్లో సిఐటియు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11, 12 తేదీల్లో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనాలని, సొంతిల్లా లేక కంపెనీ క్వార్టర్ కావాలా? దేనికి ప్రాధాన్యత ఇస్తారో తమ అభిప్రాయాన్ని బ్యాలెట్ ఓటింగ్ ద్వారా తెలుపాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సమస్యల పరిష్కారానికై సెప్టెంబర్ 15న ఏరియా జనరల్ మేనేజర్ల కార్యాలయాల ముందు జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 అధ్యక్ష, కార్యదర్శులు ఆరెపల్లి రాజమోళి, మెండే శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వెంకన్న, కే.రాజన్న, బ్రాంచి నాయకులు స్థానం రవి, నంది నారాయణ, వంగల శివ రామిరెడ్డి, ఈదుల సాగర్, దుర్గా ప్రసాద్, ఎన్.రమేష్, వి.సాగర్, రవి ప్రసాద్, రమేష్ తదితరులున్నారు.

# మన్ కీ బాత్ ప్రతీ పౌరునికి ప్రేరణనిచ్చే వేదిక

**-బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి**

**- ప్రధాని మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమం దేశంలోని ప్రతి పౌరునికి ప్రేరణనిచ్చే వేదిక అని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అన్నారు. రామగుండం కార్పొరేషన్ 48వ డివిజన్ పరిధిలోని 111వ బూత్ అధ్యక్షులు మేరుగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో 125వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి నాయకులు ఆదివారం వీక్షి ంచారు. ఈ కార్యక్రమానికి బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం తీసుకొస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. ప్రధాని మోడీ మన్ కి బాత్ కార్యక్రమం విన్న ప్రతి ఒక్కరూ దేశభక్తి, జాతీయత, సేవా భావనతో ముందుకు సాగాలన్నారు. భారత ఐక్యత, జాతీయ సమైక్యతకు నిలువెత్తు ఉదాహరణగా నిలిచిన సర్దార్ పటేల్ మాటలను ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రస్తావించారాన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రధాని మాటలు రాష్ట్ర ప్రజల్లో దేశభక్తి, త్యాగం, ఐక్యత పట్ల గర్వభావాన్ని మరింతగా పెంచాయన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ ్మనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, బిజెపి సీనియర్ నాయకులు కోడూరు రమేష్, అందే రాజ్ కుమార్ చారి, మేకల తిరుపతి,జక్కన బాలు, సిలారాపు కళ్యాణ్, డివిజన్ ప్రజలతో పాటు మేకల రజిత, మేరుగు మంజుల, రాజేశ్వరి, సుమలత, ఉమా, దీపిక, రజిత, అనూష తదితరులున్నారు.




# సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**ఎస్‌సిఇయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి**

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (ఎస్‌సిఇయూ) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. గోదావరిఖని సిఐటియు కార్యాలయంలో ఆర్జీ 1 బ్రాంచ్ కమిటీ సమావేశం ఆరెపల్లి రాజమోళి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు సొంత ఇంటి పథకం, అలవెన్స్ (పెర్క్స్)పై ఇన్కంటాక్స్, మారు పేర్లు తదితర సమస్యలు పరిష్కరిస్తామని కార్మిక ఓట్లతో గుర్తింపు, ప్రాతినిధ్యం పొందిన సంఘాలు రెండు సంవత్సరాలు గడుస్తున్న నేటికి సమస్యలు పరిష్కరించటంలో విఫలం అయ్యాయని అన్నారు. సమస్యల పరిష్కారం కొరకు మైన్స్, డిపార్ట్మెంట్లో సిఐటియు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11, 12 తేదీల్లో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనాలని, సొంతిల్లా లేక కంపెనీ క్వార్టర్ కావాలా? దేనికి ప్రాధాన్యత ఇస్తారో తమ అభిప్రాయాన్ని బ్యాలెట్ ఓటింగ్ ద్వారా తెలుపాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సమస్యల పరిష్కారానికై సెప్టెంబర్ 15న ఏరియా జనరల్ మేనేజర్ల కార్యాలయాల ముందు జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 అధ్యక్ష, కార్యదర్శులు ఆరెపల్లి రాజమోళి, మెండే శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వెంకన్న, కే.రాజన్న, బ్రాంచి నాయకులు స్థానం రవి, నంది నారాయణ, వంగల శివ రామిరెడ్డి, ఈదుల సాగర్, దుర్గా ప్రసాద్, ఎన్.రమేష్, వి.సాగర్, రవి ప్రసాద్, రమేష్ తదితరులున్నారు.


# గణేషుని మండపం వద్ద పూజలు

**-అన్నప్రసాద వితరణ**

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ 48వ డివిజన్ శ్రీ లక్ష్మీ ్మ గణపతి మారుతి మిత్ర మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేషుని మండపం వద్ద మాజీ కార్పొరేటర్ పొన్నం విద్య లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో దాత గోవింద నిర్మల నరేందర్ సహకారంతో అన్నప్రసాద వితరణ చేపట్టారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ తాజా మాజీ ఫ్లోర్ లీడర్ మహాంకాళి స్వామి, యూత్ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ పాల్గొని అన్నప్రసాద వితరణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివ, సోహెల్, శంకర్, సంపత్, నాని, సురేష్, సది, బుక్క ప్రతాప్, సతీష్, కృష్ణ చారి, రాజేందర్, రాజు, ఓదెలు, యాదగిరి నరేష్, నరేందర్, రాజేష్ తదితరులున్నారు.

పెద్దపల్లి వార్త

## ప్రధాని మన్‌కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



బిజెపి జనగామ మండలం 84వ బూత్ అధ్యక్షులు కొమురవెల్లి విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో ప్రధాని నరేంద్ర మోడీ మన్‌కీ బాత్ కార్యక్రమానికి బిజెపి నాయకులు వీక్షి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జాతీయ ఎస్సీ మోర్చ కార్యదర్శి ఎస్.కుమార్ పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో జనగామ మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య, ప్రధాన కార్యదర్శి, బండారి శ్యామ్, పంగ రవి, క్యాదశి శంకర్, బూత్ అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు రాదండి శ్రీనాథ్, ఇటుకల శ్రీనివాస్, గుండబోయిన వెంకటేష్ గుండెబోయిన సంతోష్, రాపెల్లి శ్రీకాంత్, భాషబోయిన సందీప్, కొమురవెల్లి శ్రావణ్, బాకి నరేష్, పాలడుగుల వినయ్, వీర పవన్, ౖబెరి సాయి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## నిరంతరం పోరాడేది ఎఐటియుసి మాత్రమే

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి పరిరక్షణ కోసం, కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడేది గుర్తింపు సంఘం ఎఐటియుసి మాత్రమేనని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనులు అన్నారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఎఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. కొన్ని కార్మిక సంఘాలు ఎఐటియుసిపై అనవసరపు విమర్శలు చేస్తూ కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఆ కార్మిక సంఘాలు ఎఐటియుసి పై అనవసరపు విమర్శలు చేయడం మానుకోవాలని అన్నారు. నవంబర్ 2024, మార్చి 2025లో జరిగిన స్ట్రక్చర్ సమావేశాల్లో కార్మికుల కు చెందిన పలు సమస్యల్ని పరిష్కరించాలని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని వారు పేర్కొన్నారు. యాజమాన్యం కొన్నింటిని అంగీకరించి ఈ నెల 20న వివిధ రకాల సమస్యలపై అమలు కోసం సర్క్యులర్‌లు జారీ చేసిందని, ఆ సర్క్యులర్‌లో పేర్కొన్న అంశాలు సెప్టెంబర్ నుంచి కార్మికులకు, ఉద్యోగులకు అమలు చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. కొన్ని కార్మిక సంఘాలు ఎఐటియుసి గెలిచిన తరువాత కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని చేస్తున్న విమర్శలను కార్మికులు పట్టించుకోవద్దని, సింగరేణిలో అసలు ఎన్నికలు వద్దన్న సంఘాలు ఎఐటియుసిపై చేసే విమర్శలు ౖనెతిక హక్కు లేదని వారు అన్నారు. ఈ సమావేశంలో ఎఐటియుసి నాయకులు ఎస్ వెంకట్ రెడ్డి, చెప్యాల భాస్కర్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, నాయిని శంకర్, గొడిశెల నరేశ్, బలుసు రవి, అజీం పాషా, ఉప్పులేటి తిరుపతి, ఎరవెల్లి రాజయ్య, కొప్పుల లింగయ్య, దోరగండ్ల మల్లయ్య, పెద్దెల్లి శంకర్, గోస్కుల శ్రీనివాస్, నిమ్మతి శివ, నాయిని మల్లేష్, శంకర్ రావు, సంపత్ కుమార్, ఓమాజి, రమేశ్, లక్ష్మణ్, సతీష్, అనిల్ కుమార్ గౌడ్, రాజేష్, పడాల కనకరాజు, బుర్ర భాస్కర్‌తోపాటు ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరుకల కులస్తుల ఆత్మగౌరవ పోరాట జెండా ఆవిష్కరణ..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** తరతరాలుగా గ్రామాలలో, పట్టణాలలో అత్యంత దారిద్రరేఖకు దిగువన జీవిస్తున్న ఎస్టి జాబితాలోని ఎరుకల కులస్తులు వారి చిరకాల సమస్యల సాధన కోసం ఆదివారం ఎరుకల కులస్తుల ఆత్మగౌరవ పోరాట జెండాను ఆవిష్కరించుకున్నారు. జమ్మికుంట పట్టణంలోని 16వ వార్డులో ఉన్న వందలాది ఎరుకల కుటుంబాలలోని సభ్యులు అశేశంగా తరలివచ్చిన ఈ కార్యక్రమంలో కుల నాయకులు తిరుపతి శ్రీనివాస్ మాట్లాడుతూ 1952 ఆగష్టు 31న క్రిమినల్ ట్రైబ్స్ సిటి ఆక్ట్ చట్టం రద్దు చేయబడిన సందర్భంగా ఎరుకల జాతి ప్రజల ఆత్మ గౌరవ పోరాట జెండాను ఆవిష్కరించడం జరిగిందని శ్రీనివాస్ వెల్లడించారు. అనాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దోపిడిలను మానసిక వైద్యులైన ఎరుకల కుల తెగకు చెందినవారు పసిగట్టి తమ అడవి పందులను కుళ్లగొట్టడానికి కుట్రలు తెలుసుకుని నాడు పరదేశీయులపై బాణాలు ఎక్కుపెట్టి విరోచిత పోరాటాలు చేసిన అణగారిన జాతి అని ఆయన అన్నారు. ఎరుకల జాతి తెగలపై క్రిమినల్ ట్రైబ్స్ సిటి ఆక్ట్ అనే నిర్బంధ చట్టాన్ని పెట్టి ఎరుకల జాతి ప్రజలను శారీరకంగా, మానసికంగా హింసించారని తిరుపతి శ్రీనివాస్ గుర్తు చేసారు. ఎరుకల కులస్తులు అంటేనే భయాంకరమైనటువంటి తెగగా సమాజానికి



భయభ్రాంతులను కల్పించి, వారిని ఊరి చివర దూరాన ఉంచి, అవమానాలకు గురిచేసారని ఆయన అవేదన వ్యక్తం చేసారు. ప్రస్తుత ప్రజాస్వామ్య వ్యవస్థలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్టి జాబితాలో కొనసాగుతున్న ఎరుకల కులస్తులకు ఆర్థికంగా ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు చేసి దాని ద్వారా దారిద్రంలో కొట్టుమిట్టాడుతున్న ఎరుకల కులస్తులను ఆర్థికంగా ఆదుకుని, వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని శ్రీనివాస్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం నాయకులు తిరుపతి సమ్మయ్య, రేవెల్లి బుచ్చయ్య, రాజమౌళి, రాజయ్య, కెంసారపు తిరుపతి, కేతిరి సంజీవ్‌కుమార్, లోకిని రాజయ్య, శ్రీనివాస్, చిన్నరాజయ్య, శంకర్, రవి, రాజ్‌కుమార్, ఎల్లస్వామి, కుర్ర రాజు, యూత్ అధ్యక్షులు లోకిని రాజేష్, మహేష్, సతీష్, అంజిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# బుక్కెడు బువ్వ కోసం..
# తల్లిని ఇంటి నుండి బయటకు గెంటేసిన కొడుకులు..



**హుజురాబాద్‌లో ఠాణా మెట్లు ఎక్కిన వృద్ధురాలు..**

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** నవమాసాలు మోసి, కని విద్య బుద్దులు చెప్పించి, పెంచి పెద్ద చేసి, పెళ్ళిళ్లు చేసి ఉన్నకాడికి ముగ్గురు ప్రబుద్దులకు మూడు పాల్లు అందజేసి, చిట్ట చివరికి వృద్దప్యంలో ఉన్న ఆ తల్లిని బుక్కెడు మెతుకులు పెట్టక బండ బూతులు తిట్టి, బజార్‌న పడేసిన కలియుగ కుమారుల కథ విని ఆ తల్లి దీనగాథ పలువురిని కంట నీరు పెట్టిస్తుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని పెద్దపాపయ్యపల్లి గ్రామానికి చెందిన 80 సంవత్సరాల వృద్దురాలు శనిగరపు లక్ష్మి అష్టకష్టాలు పడుతూ, కొడుకులు బువ్వ పెట్టడం లేదని, ఊరి పెద్దల సహకారంతో హుజురాబాద్ పోలీస్ ఠాణా మెట్లు ఎక్కి వచ్చి తన ముగ్గురు కుమారుల మీద పట్టణ సిఐ కర్ణాకర్‌కు ఫిర్యాదు చేసింది. తన 50 సంవత్సరాల జీవిత గాథను సిఐకి కంటతడి పెడుతూ వివరించింది. వృద్దురాలి మనోవేదనకు చెలించిపోయిన సిఐ ముగ్గురు కొడుకులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. వారి ముంగటనే వీరిలో ఎవరు బుక్కెడు బువ్వ పెట్టడంలేదని, పైగా తనపై చేయి చేసుకుంటున్నారని, ఇంటిలో ఉండనివ్వడంలేదని మానసికంగా, తనను శారీరకంగా వేదిస్తున్నారని ఆ తల్లి శనిగరపు లక్ష్మి పోలీస్ స్టేషన్‌లో కంటనీరు పెట్టింది. ముగ్గురు కొడుకులకు కౌన్సిలింగ్ నిర్వహించిన సిఐ గ్రామ పెద్ద మనుషుల ముందు ఇక నుండి తల్లిని ప్రేమగా, జాగ్రత్తగా చూసుకోవాలని ఆరోగ్యరిత్యా ఆసుపత్రికి తీసుకెళ్లాలని, మందులు ఇప్పించాలని ఊరు పెద్ద మనుషుల ముందు ఆమెను ఇక నుండి చక్కగా చూసుకుంటామని ఒప్పందం కూదుర్చి ముగ్గురు కుమారులకు గట్టిగా వార్నింగ్ ఇచ్చి పంపించిన సంఘటన హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో జరిగింది. కన్నతల్లే జన్మనిచ్చిన కొడుకులకు భారమైందని తల్లిని పట్టించుకోని కొడుకులను పోలీస్ స్టేషన్‌కు వచ్చిన అక్కడ ఉన్న ప్రజలు ఆ కొడుకులను చూసి ముక్కున వేలేసుకున్నారు. ఇంక ఈ రోజుల్లో జన్మనిచ్చిన తల్లిదండ్రులకు బుక్కెడు బువ్వ పెట్టకుండా వారిని జీవితాలను బజార్ పాలు చేస్తున్న కొడుకులను సమాజం, ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని రూపొందించి కొడుకులకు పంచి ఇచ్చిన ఆస్తులను తల్లిదండ్రులు రద్దు చేసే చట్టాలు రావాలని భయంతోనైన కొడుకులు తల్లిదండ్రులను చూసుకుంటారని ప్రజలు పాలక ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# గుండ్రాంపల్లిలో బీజేపీ సమీక్షా సమావేశం

**రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం!!**

**సెప్టెంబర్ 2న గుండ్రాంపల్లిలో బీజేపీ బహిరంగ సభ!!**

**హాజరుకానున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు**



**చిట్యాల రూరల్, ఆగస్టు 31, ప్రభాతవార్త :** చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో సెప్టెంబర్ 2న జరగబోయే బహిరంగ సభకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు హాజరుకానున్నారని జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి తెలిపారు. ఆదివారం గ్రామంలో నిర్వహించిన జిల్లా, మండల, గ్రామ స్థాయి ముఖ్యనాయకుల సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 2న గుండ్రాంపల్లిలో రెండు వేలమంది



కార్యకర్తలతో భారీ బహిరంగ సభ జరగనున్నట్లు వెల్లడించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ 125వ ఎపిసోడ్‌ను వీక్షించారు. ప్రకృతి విపత్తుల సమయంలో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, సైనికులు చేసిన త్యాగస్ఫూర్తిని ప్రధాని మోడీ ఈ కార్యక్రమంలో అభినందించినట్లు తెలిపారు. తదనంతరం కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీ, ప్రధాని మోడీ తల్లి హీరాబేన్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. రాహుల్ గాంధీ వెంటనే దేశ ప్రజలకు, ముఖ్యంగా మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జాతీయ నాయకుడు గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, నూకల వెంకటనారాయణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు మండల వెంకన్న, విద్యాసాగర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మైల నర్సింహ్మా, చంద్రశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పీక వెంకన్న, బూత్ అధ్యక్షులు మైల పరమేష్, సోమగోని నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ జి కళాశాలలో అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు 31 :** నాగార్జున ప్రభుత్వ కళాశాలలో ఉన్న ఖాళీ అధ్యాపక పోస్టులను అతిథి అధ్యాపకులతో భర్తీ చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 2 సాయంత్రం 4గంటలలోగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవా లని, సెప్టెంబర్ 3 ఉదయం 10గంటలకు కళాశాలలో ఇంటర్వ్యూలు ఉంటాయాని వెల్ల డించారు. తెలుగు 2, వాణిజ్యశాస్త్రం 2, జంతుశాస్త్రం, ఆర్థిక శాస్త్రం ఒకటి, కంప్యూటర్ సైన్స్ 2 ఖాళీలున్నట్లు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇంటర్వ్యూకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు. డెమో, ఇంటర్వ్యూల ఆధారంగా ఎంపిక ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. ఓసి, బీసీలు సంబంధిత పోస్ట్ గ్రాడ్యూయేషన్ సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు కనీసం 50శాతం మార్కులు కల్గి యుండాలని అన్నారు.

# చొప్పదండి వార్త



# ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించిన ప్రిన్సిపల్ మంగతాయారు


**పలువురు వక్తల ప్రశంసలు**



**చొప్పదండి ప్రభాతవార్త,** జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపల్ పి మంగతాయారు ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించి ఎందరో ప్రశంసలను అందుకున్నారని పలువురు వ్యక్తులు కొనియాడారు ఈ మేరకు ఆదివారం శ్రీ పియం జవహర్ నవోదయ విద్యాలయం లో నిర్వహించిన ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడారు 30 వసంతాలకు పైగా జవహర్ నవోదయ విద్యాలయ సమితిలో అత్యున్నత సేవలను విద్యార్థులకు అందించి ఎందరో విద్యార్థులకు బంగారు భవిష్యత్తును చూపారని అన్నారు ఉపాధ్యాయులు విద్యార్థులు మాట్లాడుతూ ప్రిన్సిపాల్ గా ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించి అందరి ప్రశంసలను అందుకున్నారని వారు అందించిన సేవలను కొనియాడారు ఈ సందర్భంగా నవోదయ విద్యాలయ ఉపాధ్యాయ వర్గము విద్యార్థులు ప్రిన్సిపల్ మంగతాయారు రాయుడు దంపతులను ఘనంగా సన్మానించారు సందర్భంగా నవోదయ విద్యార్థులు ప్రదర్శించిన పాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి

# ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి

**బిజెపి జిల్లా నాయకులు దొంతి సారపు సంపత్**



**చొప్పదండి ప్రభాతవార్త,** ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని బిజెపి జిల్లా నాయకులు దొంతి సారపు సంపత్ అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని వినాయక మండపాలలో ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి మాట్లాడారు రోజురోజుకు దైవభక్తి పెరుగుతుందని దాని వలన మానసిక పరివర్తన చెందుతుందని అన్నారు ఈ సందర్భంగా రుక్మాపూర్ గ్రామంలో నెలకొల్పిన 14 మండపాలలో అన్నం ప్రసాద వితరణ కోసం ఒక్కొక్క మండపానికి 25 కిలోల బియ్యాన్ని అందించారు గ్రామస్తులంతా సుఖసంతోషాలతో ఉండాలని పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు మండపాల నిర్వాహకులు గ్రామస్తులు పాల్గొన్నారు

# గణనాథుడి వద్ద అన్నదాన కార్యక్రమం

***నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు 31:***

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నల్గొండ పట్టణంలోని ఫ్లైఓవర్ వద్ద ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఫ్లై ఓవర్ సేన శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కార్య క్రమంలో విగ్రహ దాతలు చిగుర్ల సురేష్, లలిత, సింగం శ్రీనివాస్, శ్రీలత, తేరేటిపల్లి శ్రీనివాసులు, సుజాత, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కొండూరు సత్యనారాయణ, యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల ధర్నా

ప్రభాతవార్త కొనరావుపేట:



యూరియా సరిపోయేంత ఇవ్వడం లేదని రైతులు రోడ్డుపై బైఠాయించి ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామ రైతులు కావలసిన యూరియా ఇవ్వాలని కోరుతూ కోనరావుపేట రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు ఈ విషయం తెలుసుకున్న ఎస్సై ప్రశాంత్ రెడ్డి చేరుకొని రైతులతో మాట్లాడారు అయినా వినకపోవడంతో వ్యవసాయ అధికారి సందీప్ కుమార్ ధర్నా చేస్తున్న రైతులకు వద్దకు వచ్చి యూరియా స్టాక్ ఉందని ఇప్పిస్తానని తెలపడంతో రైతు ధర్నాను విరమించారు.

## యువత రాజకీయంపై చర్చా వేదిక

ప్రభాతవార్త కొనరావుపేట:



కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలు యువకుల పాత్ర అనే అంశంపై సుద్దాల గ్రామ యువత ఆదివారం చర్చావేదికను నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. యువకులు దోబ్బల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాజకీయాల్లో యువకుల పాత్ర గ్రామాల అభివృద్ధి ఎన్నికల్లో ప్రలోభాలకు లొంగకుండా యువతను సిద్ధం చేయడం వంటి అంశాలపై చర్చించామని అన్నారు. ఈ సమావేశంలో ఎర్రబెల్లి నాగరాజు క చ్చకాయల మహేష్ మాసం సుమన్ దిలీప్ జనార్ధన్ నాగరాజు రంజిత్ కిషన్ రవితేజ ప్రశాంత్ గౌడ్ శ్రీకాంత్ గౌడ్ మధు ఊరడి ప్రశాంత్ వెంకటేష్ అనిల్ నరసయ్య తదితరులు ఉన్నారు.

## యువత సన్మార్గంలో ముందుకు సాగాలి

-సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్

చందుర్తి, ఆగస్టు: 31 ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంత యువత సన్మార్గంలో ప్రయాణించాలని చందుర్తి సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో ఆదివారం మై భారత్, నెహ్రు యువ కేంద్ర ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "యువకులు క్రీడల్లో రాణించాలని, ప్రతి యువకుడు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. క్రీడలు కేవలం శారీరకంగానే కాకుండా మానసిక ఉల్లాసానికి కూడా దోహదపడతాయన్నారు. మండలంలో క్రీడలకు సంబంధించిన ఎటువంటి కార్యక్రమం ఏర్పాటు చేసిన తమ వంతు సహాయం ఎప్పటికీ ఉంటుందన్నారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకుడైన శ్రీహరి ని నాయకులు సన్మానించారు. మొదటి బహుమతి మల్యాల జట్టు, ద్వితీయ బహుమతి చందుర్తి గా నిలిచాయి. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, నాయకులు మర్త సత్తయ్య,గొట్టె ప్రభాకర్, సిరికొండ శ్రీనివాస్, పులి సత్యం, లింగాల మల్లయ్య, చిర్రం తిరుపతి, పొంచెట్టి రాకేష్, బత్తుల కమలాకర్, మర్త రాజు, గుగ్గిళ్ళ సాగర్, మెడిశెట్టి శ్రీహరి, వెంగల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాట్సాప్‌లో మత విద్వేషకర పోస్ట్ కేసు నమోదు

ప్రభాతవార్త కొనరావుపేట:



వాట్సాప్ గ్రూప్‌లో మతపరమైన విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా హిందూ దేవుళ్లపై అసభ్యకర పోస్టు పెట్టిన ఘటనపై కోనరావుపేట పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై కోనరావుపేట బీజేపీ మండల అధ్యక్షుడు మిర్యాలకర్ బాలాజీ ఫిర్యాదు ఇవ్వడంతో పోలీసులు వెంటనే స్పందించారు. శనివారం రాత్రి 10:23 గంటల సమయంలో, కురుకుంట్ల శ్రీనివాస్ కనగర్తిస్థానిక "కోనరావుపేట సమాచార గ్రూప్"లో హిందువుల మనోభావాలు దెబ్బతీయడానికి, మత విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్ట్ పెట్టాడు. దీనిని తీవ్రంగా పరిగణించిన పోలీసులు ఆవరెండ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా కోనరావుపేట ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా ఇతర మతాల నమ్మకాలను హేళన చేస్తూ, విద్వేషాలు ప్రేరేపించేలా సోషల్ మీడియా వేదికగా వ్యాఖ్యలు చేస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలుతీసుకుంటాము," అని హెచ్చరించారు.

## సైబర్ నేరాలపై గ్రామస్తులకు అవగాహన

-ఎస్సై ప్రశాంత్ రెడ్డి

ప్రభాతవార్త కోనారావుపేట:



సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోనరావుపేట ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి అన్నారు. కోనరావుపేట మండలం రాజన్న గొల్లపల్లి గ్రామంలో సైబర్ నేరాలపై ప్రజలకు ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... సెల్ ఫోన్ వల్ల ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో అన్నీ అనర్ధాలు కూడా ఉన్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు అడిగితే చెప్పవద్దన్నారు. ఆశ చూపిస్తే వాటికి ఆకర్షితులై సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. గ్రామాల్లో గంజాయి సాగుకుపాల్పడినా, రవాణా చేసినా మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమవుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమిష్టిగా కృషి చేయాలన్నారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవు తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగాఉన్నామని వారు తెలిపారు. యువత ఎక్కువ మంది మత్తుపానీయాలకు, మత్తు పదార్థాలకు బానిసలై రహదారి ప్రమాదాల్లో ప్రాణాలువదులుకుంటున్నారని, కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగుండాలంటే యువతే కీలకమని, అటువంటి యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలలో స్థిరపడాలని సూచించారు. చదువుకోవాల్సిన వయసులో బెట్టింగ్ల కాస్తూ వేల నుంచి లక్షల రూపాయలను పోగొట్టుకుంటున్నారన్నారు. ఈ వ్యసనం వదలలేక అప్పులు చేస్తున్నారన్నారు. రుణయాప్ ఆశ్రయిస్తున్నారు. అప్పులు తిరిగి చెల్లించలేక ఆ ఒత్తిడిలో చదువులను గాలికి వదులుతున్నారు. అప్పుల ఒత్తిడి ఇంకా ఎక్కువైతే ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## కింగ్స్ యూత్ ఆధ్వర్యంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు

-భక్తులకు అన్నదానం

చందుర్తి ఆగస్టు 31 ప్రభాతవార్త:

చందుర్తి మండల కేంద్రంలో పోచమ్మ వీధిలో కింగ్స్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడికి ఆదివారం రాత్రి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు, ప్రముఖ ఎన్నారై మోతె బాబు ఆధ్వర్యంలో భారీ మండపాన్ని ఏర్పాటు చేసి గ్రామంలో అతి పెద్ద విగ్రహాన్ని నెలకొల్పి ప్రత్యేక పూజలు చేశారు, మోతే సృజన్ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, నాయకుల పులి సత్య గౌడ్, వట్టిమల రవి, ఈశ్వర్, జగన్, మర్త గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.




## వర్తక వ్యాపారుల సంఘం వినాయక మండపంలో మహా కుంకుమ పూజ

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:





వేములవాడ పట్టణంలోని బద్ది పోచమ్మ వీధిలో శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో, శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆతిథ్యంతో ఆదివారం మహా కుంకుమ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది మహిళామణులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. కార్యక్ర మానికి వేద బ్రాహ్మణులు మంత్రోచ్ఛా రణలతో పూజా కార్యక్రమాలు నిర్వహించగా, ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ, వేములవాడ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ మధు రాజేందర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, వ్యాపారుల సంఘం గౌరవాధ్యక్షులు యెల్ల పోశెట్టి, సంఘం అధ్యక్షులు పిన్నింటి హన్మాండ్లు, ప్రధాన కార్యదర్శి కుస హరీష్, గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ బెంద్రం తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ కూర దేవయ్య, కోశాధికారి నక్క వేణు, ప్రధాన ఆర్గనైజర్ బొడ్ల రాము, సహ ఆర్గనైజర్ కాసారపు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వ్యాపారుల సంఘం అధ్యక్షులు పిన్నింటి హన్మాండ్లు మాట్లాడుతూ.. గత 13 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా గణేష్ విగ్రహ ప్రతిష్ఠ, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉదయం సాయంత్రం పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ వేడుకల కోసం సహకరించిన దాతలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## గిరిజనుల మధ్య చిచ్చు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రభాతవార్త-కొనరావుపేట:

గిరిజనుల మధ్య చిచ్చు పెడుతున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇన్చార్జి బానదు నరేష్ నాయక్ అన్నారు. కోనరావుపేటలో ఆదివారం అయిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో సామరస్యంగా జీవిస్తున్న గిరిజన తెగల మధ్య ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపీ సోయం బాబురావు చిచ్చు పెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు ఒకే భాష ఒకే సంస్కృతి ఒకే సాంప్రదాయం ఒకే జీవన విధానం ఉన్న తెగలను వేరు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు వారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇన్చార్జి మీనాక్షి నటరాజ్ స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ రాజు నాయక్ ప్రకాష్ నాయక్ తిరుపతి గణేష్ తదితరులు ఉన్నారు.



# పంటల నష్టంపై వెంటనే సర్వే చేయించాలి

**-ఎకరాకు రూ.25వేల నష్టపరిహారం అందించాలి**
**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్**

మంథని రూరల్ ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు పంటలకు ఇన్సూరెన్స్ చేయిస్తామని,మంచి గిట్టుబాటు ధర కల్పిస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు డిక్లరేషన్ పేరుతో నట్టేట ముంచారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. ఆదివారం మంథని మండలం పోతారం, విలోచవరం గ్రామాల్లో గోదావరి నది వరద ఉధృతికి మునిగిన పంటలను రైతులతో కలిసి పరిశీలించారు. ఆయా గ్రామాల్లోని రైతులను సాగు చేసిన పంటలన్నీ వరదపాలు అయ్యాయని మాజీ ఎమ్మెల్యేకు తమ గోడు వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి నది వరద ఉధృతికి విలోచవరం, పోతారం గ్రామాల్లోని పంట పొలాల్లో ఐదు రోజులుగా నీళ్ల నిలిచి ఉన్నాయన్నారు. వందల ఎకరాల్లో పత్తి పంట మాడిపోగా, వందల ఎకరాల్లో వరి పంట నీటిలో మునిగిపోయిందన్నారు. అయితే నీళ్ల తగ్గితే వరి పంటకు ఏమీ కాదని రైతులను అడిగితే ఇప్పటికే వరి పొలాలన్నీ మురుగు వాసన వస్తున్నాయని, పంట పూర్తిగా కుళ్లపోతుందని చెప్పారన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా గత ఏడాది నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించలేదన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతు మంచిగా ఉంటేనే రాజ్యం



మంచిగా ఉంటుందని అన్నారు. ప్రజలు, రైతుల పక్షాన పోరాటం చేస్తుంటే పోలీసులతో అణిచివేయాలని భయభ్రాంతులకు గురి చేస్తే భయపడేది లేదన్నారు. అక్రమంగా కేసులు పెట్టి భయపెట్టకుండా ప్రజల పక్షాన తాము విన్నవించే వాస్తవ విషయాలను గ్రహించాలని ఆయన హితవు పలికారు. గోదావరివరదలో మునిగిపోయిన పంటలను వెంటనే సర్వే చేయించి నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ.25వేల నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట టిఆర్ఎస్ నాయకులు , రైతులు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**-తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడు బండారి సుధాకర్**
**-కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి పోస్టు కార్డులు**

ముత్తారం, ప్రభాతవార్త:

ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం ముత్తారం మండల అధ్యక్షుడు బండారి సుధాకర్ డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షులు సీమ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో తెలంగాణ ఉద్యమకారులు పోస్టు కార్డులను ఆదివారం పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే తమ బతుకులు బాగు పడుతాయనుకుంటే దుర్భర జీవితాలు



అనుభవిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు కెక్కర్ల శ్రీనివాస్, తన్నీరు రాజేశం, కన్నం సత్యనారాయణ, జక్కుల సదయ్య, అల్లం శేఖర్, అల్లం తిరుపతి, తూర్పు రాజేశం, అక్కల స్వామి, తీర్థాల సురేందర్, పెట్టం శంకర్ తదితరులున్నారు.

# హెచ్ఎంఎస్ మహాసభలకు బయలుదేరి వెళ్లిన నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ నస్పూర్ కాలనీలో జరిగే హెచ్ఎంఎస్ 26వ మహాసభలకు సింగరేణి ఆర్జీ 1, 2, 3 ఏరియాల కార్మికులు, నాయకులు ఆదివారం బయలు దేరి వెళ్లారు. గోదావరిఖని తిలక్ నగర్ హెచ్ఎంఎస్ కార్యాలయం నుంచి రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో పట్టణంలో ఆదివారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రమేష్ నగర్, ఎల్బినగర్, సీతానగర్ చౌరస్తా, జీఎం ఆఫీస్ మీదుగా ర్యాలీ కొనసాగించి, మహాసభలకు తరలివెళ్లారు. ముందుగా రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో హెచ్ఎంఎస్ అన్ని రంగాల కార్మికులకు దిక్సూచిగా మారనుందని, కార్మికుల హక్కుల కోసం పోరాడుతుందన్నారు. రాబోయే సింగరేణి ఎన్నికల్లో యజమాన్య తొత్తు సంఘాలను కూల్చడం ఖాయమని, రాష్ట్రంలో, సింగరేణిలో హెచ్ఎంఎస్ మళ్లీ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని, దానికి మహాసభలే నిదర్శమని అన్నారు.

# డాక్టరేట్ అందుకున్న మాడిశెట్టి మహేష్

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మాడిశెట్టి మహేష్ ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ద్వారా డాక్టరేట్ అందుకున్నారు. మాడిశెట్టి మహేష్ చేసిన సేవలను గుర్తించిన ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ఆయనను డాక్టరేట్‌కు ఎంపిక చేసింది. ఈ మేరకు ఆగస్టు 30న నాంపల్లి సురవరం ప్రతాపరెడ్డి యూనివర్సిటీలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో అకాడమీ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్, యాక్టర్ డాక్టర్ ఘర్షణ శ్రీనివాస్, ఫిలిం ప్రొడ్యూసర్, యాక్టర్, వందే భారత్ సేవ్ ఇండియా మూవీ డైరెక్టర్ డాక్టర్ మల్లం రమేష్, గూడూరి చెన్నారెడ్డి, స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా నేషనల్ అడ్వైజర్, ఇండియన్ ప్రజా కాంగ్రెస్ నేషనల్ జనరల్ సెక్రెటరీ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి, స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో కోఆర్డినేటర్ డాక్టర్ ఆకుల మంజుల, ఇతర అతిథులు చేతుల మీదుగా మహేష్‌కు ఈ అవార్డు ప్రదానం చేశారు. తనకు ఈ అవార్డు అందజేయడం పట్ల మహేష్ ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీకి కృతజ్ఞతలు తెలిపారు.



మంథని వార్త

# గాంధీ చౌక్ గణేష్ ఉత్సవ సమితి వద్ద ఆకట్టుకున్న ఆదిత్య హృదయ పఠనం

మంథని - ప్రభాతవార్త:



వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు ఆదివారం మంథని పట్టణంలోని గాంధీ చౌక్ గణేష్ ఉత్సవ సమితి వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద మహిళలు సామూహిక ఆదిత్య హృదయ పఠనం నిర్వహించారు. ఉత్సవ సమితి సభ్యురాలు రేపాల ఉమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గాంధీ చౌక్ ప్రాంతానికి చెందిన మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు ఆదిత్య హృదయ పఠనం తో పాటు సామూహిక మంగళ హారతులను వినాయకుడికి నివేదించారు.ఈ కార్యక్రమంలో కొమురోజు రమ్య, ఒల్లాల జ్యోతి, వడ్ల కొండ అనిత, వడ్లకొండ జ్యోతి, రాపర్తి లక్ష్మి, కుక్కదపు కళ్యాణి, కొమురోజు స్వాతి, రజిత మాల, పెండ్యాల అనిత, ఎం స్వప్న తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 7న ఐఎఫ్‌టియు రాష్ట్ర స్థాయి సదస్సు

గోదావరిఖని, ప్రభాతవార్త:




సెప్టెంబర్ 7న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర స్థాయి సదస్సు జరుగనుందని ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ తెలిపారు. ఐఎఫ్‌టియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో జిల్లా సదస్సును ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ సదస్సు జరుగనుందని, సదస్సులో వేలాదిగా కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ, జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్, నాయకులు చిలుక శంకర్, ఈదునూరి రామకృష్ణ, ఐ.రాజేశం, పి.స్వామి, కొండ్ర మొగిలి, ఎం.దుర్గయ్య, టి.రాయమల్లు, ఎద్ల రవి కుమార్, ఎం.కొమరయ్య, బి.కొమరయ్య, రమేష్, పెరుక వెంకటస్వామి, ఓదెలు, పద్మ, రాజేశ్వరి, రాయమల్లమ్మ, బానమ్మ తదితరులున్నారు.

# ముందస్తు అరెస్ట్

గోదావరిఖని, ప్రభాతవార్త:

బిజెపి మహిళా మోర్చ రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య అరుణ్ కుమార్‌ను గోదావరిఖని గౌతమీనగర్‌లోని వారి నివాసంలో వన్‌టౌన్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బిజెపి రాష్ట్ర శాఖ పార్టీ కార్యాలయం ముందు నిరసనకు పిలుపునివ్వగా, తరలివెళ్తారని ముందుగా వారిని అరెస్ట్ చేశారు.



# ధర్మపురిలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

**ధర్మపురి, ప్రభాతవార్త:**

భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ పట్ల కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో పాటు మరికొందరు కాంగ్రెస్ నాయకులు అనుచిత వాక్యాలు చేశారంటూ స్థానిక బిజెపి నాయకులు ఆదివారం రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బీహార్ లో కాంగ్రెస్ నాయకులు చేపట్టిన ఓటు చోరీ యాత్ర , ఓటర్ అధికారి యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ, తమ పార్టీ నాయకులు దేశ ప్రధాని నరేంద్ర మోడీ తల్లి గురించి అనుచిత వాక్యాలు చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు బిజెపి నాయకులు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద రాహుల్ గాంధీతోపాటు కాంగ్రెస్ నాయకులు దిష్టిబొమ్మను దగ్ధం చేసి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజు భాస్కర్, కుమ్మరి తిరుపతి, పిల్లి శ్రీనివాస్, బెజ్జారపు లవన్, బండారి లక్ష్మణ్, పోగుల గుండయ్య, స్తంభంకాడి శ్యాం, సత్యనారాయణ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త



## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

**ఎండపల్లి, ప్రభాతవార్త:**



మండల బిజెపి పార్టీ నాయకులు ఆదివారం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు బీహార్ ఎన్నికల సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తల్లి గురించి రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండలంలోని రాజారాంపల్లి కూడలి వద్ద బీజేపీ నాయకులు, కార్యకర్తలు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎండపల్లి బీజేపీ మండల అధ్యక్షుడు రావు హనుమంతరావు , బిజెపి ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు మాట్లాడుతూ రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ఆయన అహంకారానికి, అపరిపక్వతకు నిదర్శనమన్నారు. నిరాశ నిస్పృహలతో (ఫ్రస్టేషన్లో )రాహుల్ గాంధీ దిగజారి మాట్లాడుతున్నారని ఆరోపించారు. దేశ ప్రజలకు, మోదీకి తక్షణమే క్షమాపణ చెప్పాలని బీజేపీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ధర్మపురి నియోజకవర్గ కన్వీనర్ కొమ్ము రాంబాబు , మండల అధ్యక్షులు రావు హన్మంత రావు, మండల ఉపాధ్యక్షులు వ్యాల్ల పున్నమి రెడ్డి, గోపిన వేణి గంగా చలం, మేడిపల్లి రాజశేఖర్, పొన్నం నరేష్ గౌడ్, ఉపాధ్యక్షులు దుర్గం రమేశ్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు అమరగొండ దివాకర్ గౌడ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జిట్టవేణి రమేష్, మండల కార్యదర్శి రమేష్ కిరణ్, ఓబీసీ మోర్చా మండల ఉపాధ్యక్షులు మెట్టుపల్లి సాగర్, మండల సీనియర్ నాయకులు ఏలేటి భాస్కర్ రెడ్డి,మూల ప్రశాంత్, బూత్ అధ్యక్షులు కుశనపెల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయకుని నిమజ్జనం కుటుంబ సభ్యులతో పాల్గొన్న పోలీస్ సిబ్బంది

**పెగడపల్లి, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో పోలీస్ సిబ్బంది నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక చవితి రోజు వినాయకుని ప్రతిష్టించారు. గత ఐదు రోజుల నుంచి పూజలు నిర్వహించి ఆదివారం సాయంత్రం వినాయకుని నిమజ్జనంకై పోలీస్ సిబ్బంది తమ కుటుంబ సభ్యులతో వినాయకున్ని ఊరేగింపు చేసి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా పోలీస్ సిబ్బందికి డ్యూటీలు ఉండటంతో నిమజ్జనం చేస్తున్నామన్నారు. వినాయకుని నిమజ్జనంలో పోలీసులు తమ కుటుంబ సభ్యులతో నిమజ్జనంలో పాల్గొనడంతో కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్సై కిరణ్ కుమార్, పోలీస్ సిబ్బంది ఎల్లయ్య, శ్రీనివాస్, శ్రవణ్ కుమార్, శ్రీకాంత్, సంపత్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణిత, సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

**ముత్తారం, ప్రభాతవార్త:**

ముత్తారం మండలంలోని అన్ని జిల్లా పరిషత్ పాఠశాలలు, కెజిబివి మోడల్ స్కూల్‌కు చెందిన యూపీ, సెకండరీ లెవల్ విద్యార్థులు ముత్తారం జడ్పిహెచ్ఎస్‌లో గణిత, సైన్స్ టాలెంట్ టెస్టులు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. సెకండరీ లెవెల్లో పోతారం పాఠశాల విద్యార్థులు అభిలాష్, అజయ్, లక్కారం విద్యార్థి సాయి తేజ, అడవి శ్రీరాంపూర్ విద్యార్థి కోమలత, మోడల్ స్కూల్ విద్యార్థి వర్షిత్ సత్తా చాటారు. యూపీ లెవెల్‌లో పోతారం విద్యార్థులు అక్షి త్, ప్రావస్తి, ఖమ్మంపల్లి విద్యార్థి మహంత్, అడవీ శ్రీరాంపూర్ విద్యార్థి రాణా ప్రతాప్, మోడల్ స్కూల్ విద్యార్థి విజ్ఞానసాయి మంచి ప్రతిభ కనబరిచారు. వీరు జిల్లా పోటీలకు ఎంపికయ్యారని మండల విద్యాధికారి హరిప్రసాద్ తెలిపారు. జిల్లా స్థాయికి ఎంపికైన వీరిని మండల విద్యాధికారి హరిప్రసాద్, ఎంపిడిఓ సుఏష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పద్మ అభినందించారు.

## ఆర్థిక సహాయం అందజేత

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

గోదావరిఖని హనుమాన్ నగర్‌కు చెందిన మామిడి సంపత్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా, అతని కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని ఖర్చుల కోసం నీడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నీడ మన 100 రూపాయలు సమాజంకోసం గ్రూప్ నుంచి రూ.5వేలను ఆర్థిక సహాయంగా ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి రఘు, నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ముగ్గురు శ్రీనివాస్ మిత్రులను ఘనంగా సన్మానించిన తెలంగాణ శ్రీనివాస సేవా సంస్థ

**జగిత్యాల, అర్బన్ ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా కేంద్రంలో శ్రీనివాస్ అనే పేరు గల ముగ్గురు ప్రముఖులను ఘనంగా సన్మానించిన తెలంగాణ శ్రీనివాస సేవా సంస్థ విశిష్ట సేవలందించి నందుకు గాను జాతీయ ఉత్తమ పోలీసు అవార్డు గ్రహీత ఎ ఎస్ ఐ రాజేశుని శ్రీనివాస్ ను, సంస్కృతంలో పి ఎచ్ డి పూర్తి చేసి డాక్టరేట్ పట్టా నందుకున్న శ్రీ గుండి శ్రీనివాస్ ను, తెలుగు ఓరియంటల్ విభాగంలో పి ఎచ్ డి చేసి డాక్టరేట్ పట్టా అందుకున్నందుకుగా ను రాపర్తి శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించు కునే అవకాశం రావడం మన అదృష్టంగా భావించాలని తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ వూట్కూరి శ్రీనివాస్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఊట్కూరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఒకే పేరు గల శ్రీనివాస మిత్రులను వాట్సాప్ గ్రూప్ ద్వారా 22 నెలల క్రితం మొదలు చేయడం జరిగిందని. మీ తెలంగాణ శ్రీనివాసల సేవా సంస్థ ద్వారా ఎన్నో మంచి కార్యక్రమాలు చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా తల సేమియా సోకిన 700 మంది పిల్లలకు రక్తదానం అందించడం జరిగిందని అన్నారు.అందువలన ప్రతి శ్రీనివాసుడు సమాజ సేవ చేసే కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. ప్రతి శ్రీనివాస మిత్రుడు గర్వపడే లాగ రక్తదానం లాంటి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలతో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందింది అని గుర్తు చేసారు. సన్మానం అందుకున్న ముగ్గురు శ్రీనివాస్ మిత్రులు ఈ సన్మానం మా ముగ్గురిదే కాదు శ్రీనివాస్ పేరు గల ప్రతి ఒక్క మిత్రుడిది అని అన్నారు. ఎన్నో సన్మానాలు అందుకున్నందుకు సంతోషం వచ్చినప్పటికీ ఒకే పేరు గల నా శ్రీనివాస కుటుంబం మిత్రులు మమ్మల్ని సన్మానించినందుకు ఎంతో గర్వంగా ఉందని విశిష్ట సేవలందించి నందుకు గాను జాతీయ ఉత్తమ పోలీసు అవార్డు గ్రహీత శ్రీ రాజేశుని శ్రీనివాస్ ఎఎస్ఐ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో జగిత్యాల జిల్లాలోని శ్రీనివాస్ పేరు గల మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవి విమరణ శుభాకాంక్షలు తెలిపిన గుండేటి

**ఓదెల, ప్రభాతవార్త:**

ఓదెల మండలంలోని పొత్కపల్లి పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ లక్ష్మీనారాయణ పదవి విమరణ పొందుతున్న సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో లక్ష్మీనారాయణ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీనారాయణ తను పోలీసు వృత్తిలో ప్రజలకు మంచి సేవలు అందించి మంచి పేరు తెచ్చుకున్నారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూఈ ప్రాంత ప్రజలు తమను ఎప్పుడు గుర్తుపెట్టుకుంటామని అన్నారుఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు చర్లపల్లి సురేష్ తో పాటు ఇతరులు పాల్గొన్నారు...



## గణపయ్యకు 108 భోగాలతో నైవేద్యం

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**



విఘ్నాలు తొలగించే వినాయకుని నవరాత్రి ఉత్సవాలు గొల్లపల్లి మండల వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటున్నారు. ఆదివారం రోజున మండల కేంద్రంలోనీ ఆర్యవైశ్య భవనం లో మహిళలు రకరకాల పిండి వంటలు, స్వీట్లతో 108 బోగాల తో వినాయకునికి నైవేద్యం సమర్పించారు. మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర యూత్ నల్లగుట్ట,హిందూ స్వరాజ్ యూత్,లోతునూర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ స్వామి ఆలయంలో,మల్లన్న పేట బజరంగ్దళ్ యూత్, జగడం బాయ్స్ యూత్, శ్రీ మల్లికార్జున స్వామి యూత్ అసోసియేషన్, శ్రీరాములపల్లి లో చేనేత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తుండగా శనివారం రాత్రి పంచామృతాలతో గణపతి దేవునికి అభిషేకం నిర్వహించారు ఆదివారం మహిళల చే సామూహిక కుంకు మార్చన,సుహాసిని పూజ నిర్వహించారు.మండలం లోని పలు గ్రామాలలోని వినాయక మండపాలలో ఆదివారం రోజున ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమాలలో వినాయక మండపాల నిర్వహకులు,భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే

కోరుట్ల /మెట్ పల్లి, ప్రభాతవార్త :



కోరుట్ల నియోజకవర్గం లో గల సమస్యలపై అసెంబ్లీలో జీరో అవార్సులో కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ కుమార్ గలమెత్తారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఆదివారం పొద్దున నుంచి ఆరోగ్య శ్రీ సేవలు ఆగిపోయాయని అది బాధాకరమని తెలిపారు. ఎన్నికలప్పుడు ఆరోగ్య శ్రీ ని ఐదు లక్షల నుండి పది లక్షలు చేస్తామని గొప్పలు చెప్పారని కనీసం ఇప్పుడు బిల్లులు కూడా ఇవ్వట్లేదని తెలిపారు. ఆరోగ్య శాఖ మంత్రి నాకు పూర్తి మద్దతిస్తున్నారని మరి ఎందుకు పనులు జరగట్లేదో అర్థం అవ్వట్లేదన్నారు. ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టేబులేషన్ యాక్ట్ గురించి మాట్లాడుతున్నామని ప్రైవేట్ మెడికల్ ట్రీట్మెంట్స్ ఇవ్వడం మానేసిన తర్వాత దాని గురించి ఏం మాట్లాడాలని కనీసం వాళ్ళ బిల్లులు ఇవ్వట్లేదని హాస్పిటల్ లో ట్రీట్మెంట్ చేయనప్పుడు ఇవెందుకు మాట్లాడటమన్నారు. కోరుట్ల నియోజకవర్గంలోని మెట్ పల్లి, కోరుట్ల హాస్పిటల్స్ సమస్యలు ఎన్నిసార్లు మాట్లాడిన ఒక్కటి కూడా నెరవేరలేదని ఇదే సమస్య నేను మొదటిసారి అసెంబ్లీలో అడుగుపెట్టినప్పటి నుండి చెప్పిన 22 నెలల గడుస్తున్న కనీసం పట్టించుకోవట్లేదన్నారు. మంచం పట్టిన మాన్యం అని చిన్న వయసులో చూశానని మళ్లీ ఇలాంటి న్యూస్ చూడాల్సిన పరిస్థితి వచ్చిందని, మెట్ పల్లి హాస్పిటల్ గురించి ఆరోగ్యశాఖ మంత్రి తెలుపగా వారు వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు తెలియజేసి యాక్షన్ తీసుకోమని 75శాతం పూర్తయిందని వెంటనే బిల్లులు అందించి మిగతా పనులు పూర్తి చేయాలని చూడాలని నా ముందే ఫోన్ చేశారని, మూడు నాలుగు సార్లు ఆరోగ్య శాఖ మంత్రి కలిసి ఇదే విషయం వివరించగా మూడు నాలుగు సార్లు మంత్రి రెస్పాన్స్ అయి సంబంధిత అధికారులకు తెలిపారని కనీసం ఇప్పటికీ ఒక ఇటుక పెళ్ల కూడా పేర్చలేదని ఏం జరుగుతుందో తెలుసుకోవాలన్నారు. స్పీకర్ కూడా ఈ విషయం గురించి ఆలోచించి సంబంధిత అధికారులకు ఫైనాన్స్ మినిస్టర్ తెలియజేయాలన్నారు. ఆశా వర్కర్ల జీతం గురించి మాట్లాడుతూ మేము గవర్నమెంట్ లో ఉన్నప్పుడు 2500 ఉన్న జీతాన్ని పదివేల రూపాయలు చేశామని మీరు 18,000 చేస్తామని చెప్పి చేయట్లేదని, గ్రౌండ్లో ఏ వర్క్ అయినా ఆశ వర్కర్ల మీద ఆధారపడి ఉంటుందని, ఫీవర్ విజిట్, ఫీల్డ్ విజిట్స్, అన్ని వాళ్లే చేస్తున్నారు వెంటనే వారికి జీతాలు పెంచాలన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని కంటిన్యూ చేయాలని ఆశ వర్కర్లకు జీతాలు వెంటనే పెంచాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కనీసం మందులు కూడా లేవని మారుతున్న వాతావరణ పరిస్థితులు బట్టి వైరల్ ఫీవర్ వచ్చే అవకాశం ఉందని దానికి కనీసం సరిపడా మందులు హాస్పిటల్లో ఉంచాలన్నారు. కోరుట్ల హాస్పిటల్ ప్రారంభించి రెండు సంవత్సరాలు గడుస్తున్న హాస్పిటల్ ఖాళీగా ఉందని కనీసం ఒక్క స్టాఫ్ కూడా నియమించలేదని తెలిపారు. దాని గురించి చాలా సార్లు చెప్పిన ఈ విషయాన్ని పట్టించుకోవట్లేదని మళ్లీ ఒక్కసారి చెబుతున్నానని హాస్పిటల్ లో స్టాఫ్ ను వెంటనే రిక్రూట్ చేయాలని తెలిపారు. ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్తున్నారని, ప్రభుత్వ ఆస్పత్రులను బలపరుచుకోవాలని అసెంబ్లీలో కోరారు.

# నూతన పంచాయతీ కార్యదర్శి జాయిన్ కాకముందే రిలీవ్ ?

**-చిగురుమామిడి మండలంలో సిత్రాలు ఎన్నెన్నో**

**-ఎంపీడీఓ చెప్పినప్పటికి ఫలితం లేకపోయింది**

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామ పంచాయతీ కార్యదర్శి బదిలీ అయినట్లు తెలుస్తోంది. అయితే ఇదే మండలం నకు బదిలీపై నూతన కార్యదర్శి రావల్సి ఉండగా ఆమె లీవ్ లో ఉండగానే ముదిమాణిక్యం కార్యదర్శి ని ఏ విధంగా బదిలీ, రిలీవ్ చేస్తారని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం గునుకులపల్లి పంచాయతీ కార్యదర్శి ని ముదిమాణిక్యం గ్రామానికి ఇంచార్జి గా ఇచ్చారు. అయితే ఈ విషయం లో ఎంపీడీఓ మాకు నూతన కార్యదర్శి జాయిన్ అయిన తరువాత మాత్రమే ఇంతకు క్రితం ఉన్న కార్యదర్శిని బదిలీ చేస్తామని చెప్పినప్పటికి జడ్పి అధికారుల ఒత్తిడితో కార్యదర్శిని బదిలీ చేయాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిసింది. ఇలా చిగురుమామిడి మండలం నుండి జిల్లా అధికారులు ఇష్టారాజ్యంగా ఉద్యోగులను బదిలీలు చేయించడంపై సర్వత్రా విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఇప్పటికైనా తమ గ్రామానికి నూతన పంచాయతీ కార్యదర్శి వెంటనే జాయిన్ కావాలని లేదంటే ఇంతకు క్రితం ఉన్న కార్యదర్శి బదిలీ నిలిపివేయాలని ముదిమాణిక్యం గ్రామస్థులు కోరుతున్నారు. ప్రస్తుతం ఇంచార్జి కార్యదర్శి తో పూర్తి స్థాయిలో పనులు అవుతలేవని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలం లో ఇప్పటికే అధికారుల, ఉద్యోగుల, సిబ్బంది మీద ఓ వైపు అధికార పార్టీ నేతల ఒత్తిడి ఇప్పుడు జిల్లా అధికారుల ఒత్తిడి కూడా పెరుగుతుంది అనటానికి ముదిమాణిక్యం పంచాయతీ కార్యదర్శి బదిలీ ఒక ఉదాహరణ గా చెప్పుకోవచ్చు.

# గణేష్ మండపాలను సందర్శించిన సిపి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

నగరంలోని చైతన్యపురి, రాంనగర్, గోదాము గడ్డ, మార్వాడి మందిర్, టవర్ సర్కిల్, గాంధీ రోడ్డు, నాఖా చౌరస్తా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సిపి గౌష్ ఆలం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వినాయక విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండప నిర్వాహకులతో మాట్లాడిన కమీషనర్, నిమజ్జనం కార్యక్రమం గురించి అడిగి తెలుసుకున్నారు. మండపాల వద్ద శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షి ంచారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నిమజ్జనం రోజున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో టౌన్ ఏసిపి వెంకట స్వామి, ట్రాఫిక్ ఏసిపి యాద గిరి స్వామి, పట్టణ పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు రామచం ద్రరావు, సృజన్ రెడ్డి, జాన్ రెడ్డి, రమేష్, విశ్వ హిందూ పరిషత్ నుండి రాధాకృష్ణ రెడ్డి, రమేష్ లు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలభిషేకం

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మండేపల్లి చౌరస్తాలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎగుర్ల ప్రశాంత్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ చిత్రపటానికి మండల కాంగ్రెస్ నేతలు పాలాభిషేకం చేశారు. ఈ మేరకు శనివారం రోజున బిజెపి నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం పట్ల యువజన కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎగుర్ల ప్రశాంత్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ భావి భారత ప్రధాని అని అన్నారు. మతం పేరుతో దేశంలో అల్లర్లు, ఓట్ల కోసం దేవుడిని వంచించే నైజం బిజెపి నేతలదని అన్నారు. రాహుల్ గాంధీ కుటుంబాన్ని విమర్శించే నైతిక హక్కు బీజేపీ వాళ్లకు లేదు అని అన్నారు. ప్రాణ త్యాగాలు చేసిన గాంధీ కుటుంబం మీద నిందలు వేస్తే ఊరుకోం అని బిజెపి నేతలను హెచ్చరించారు. దేశాన్ని ప్రైవేటీకరణ పేరు మీద అమ్మకానికి పెట్టిన ప్రభుత్వం బిజెపి అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇంకో సారి రాహుల్ గాంధీ కుటుంబాన్ని విమర్శిస్తే సహించేది అని ఫైర్ అయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మోర లక్ష్మీ మరాజం, బండి పరశురాములు, గణాధి కిషన్, రెడ్డి పరశురాములు, రాపల్లి ఆనందం, సామల రమేష్, అంకారపు మహేష్, మోర కిరణ్, యువజన కాంగ్రెస్ నాయకులు ఎల్ల తిరుపతి, భైరీ వేణు, రంగు మనికుమార్, బోయిని చందు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..



## సిరిసిల్ల వరద బాధితులకు

# రూ.10 లక్షల సాయం

**- కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటన**

**-ఆ సాయాన్ని సిరిసిల్ల కలెక్టర్‌కు**

**అందజేయనున్న బండి సంజయ్**


సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:

అకాల వర్షాలు, వరదలతో నష్టపోయిన జిల్లాల ప్రజలను ఆదుకోవాలంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు ఇచ్చిన పిలుపు మేరకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. అకాల వర్షాలతో నష్టపోయిన సిరిసిల్ల జిల్లా ప్రజలను ఆదుకునేందుకు రూ.10 లక్షల రూపాయలను అందజేయనున్నట్లు ప్రకటించారు. ఎంపీ లాడ్స్ నిధుల నుండి ఈ మొత్తాన్ని సంబంధిత సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కు త్వరలోనే అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంతోపాటు ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. అకాల వర్షాలతో సిరిసిల్ల జిల్లాలో భారీ ఎత్తున నష్టం సంభవించిందన్నారు. రైతులకు పెద్ద ఎత్తున పంట నష్టం సంభవించిందని, పలువురు నిరాశ్రయులయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎంపీ లాడ్స్ నిధుల మొత్తాన్ని సిరిసిల్ల జిల్లా బాధితులను ఆదుకునేందుకు జిల్లా కలెక్టర్ ద్వారా ఖర్చు చేయనున్నట్లు పేర్కొన్నారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో

# ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొన్నారు. అనంతరం సందర్భంగా సీపీ మాట్లాడుతూ... ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారని, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బంది తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది. ముఖ్యంగా రామగుండం కమిషనరేట్ పోలీసు శాఖ సూచించిన మేరకు ఆయా మండపాల నిర్వాహకులు, యువత జాగ్రత్తలు తీసుకోవడం కనిపించిందని, ఇదేరీతిలో నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని ప్రజలకు సీపీ తెలిపారు. అనంతరం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో గత ఐదు రోజులుగా విశేష పూజలు అందుకున్న గణనాథుని శోభయాత్రను సీపీ ప్రారంభించగా గణపతి దేవుని ప్రతిమను డప్పు వాయిద్యాలతో, పోలీస్ అధికారులు సిబ్బంది, పిల్లలు, మహిళల కోలాటం ఆట పాటలతో అందరు ఆనందోత్సవ నృత్యాలతో కోలాహలం మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు శ్రీనివాస్, సిసి హరీష్, ఆర్ఎస్ఐ పోచలింగం, స్పెషల్ పార్టీ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# వినాయకుడిని దర్శించుకున్న మాజీమంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలోని పలు వార్డులలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలలోని గణనాధున్ని ఆదివారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండప నిర్వాహకులతో మాట్లాడారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు

